RNI NO:TELTEL/ 2023/89546



# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 183 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 11 నవంబర్ 2025 | వెల : 4/-



### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్‌కు

# సర్వం సిద్ధం

**ఉదయం ప్రారంభం కానున్న పోలింగ్**

**పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్**


**డ్రోన్ల ద్వారా సెక్యూరిటీ మానిటరింగ్ చేస్తామన్న కర్ణన్**

**జూబ్లీహిల్స్**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మంగళవారం ఉదయం ప్రారంభం కానున్న పోలింగ్ కోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. యూసఫ్‌గూడలోని డీఆర్‌సీ సెంటర్‌లో ఈసీ అధికారులు సిబ్బందికి ఈవీఎంలను, పోలింగ్ స్టేషన్లను కేటాయించారు. ఎన్నికల సిబ్బంది సాయంత్రం లోగా పోలింగ్ స్టేషన్లకు చేరుకుంటారు. జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈసారి డ్రోన్ల ద్వారా సెక్యూరిటీ మానిటరింగ్ ఉంటుందని కర్ణన్ తెలిపారు. ప్రతి అభ్యర్థికి ఒక్కో పోలింగ్ ఏజెంట్ పాస్‌ను అందించినట్లు ఆయన పేర్కొన్నారు.

## 3 పార్టీలకు

# టెన్షన్




**భారీగా రంగంలోకి బెట్టింగ్ రాయుళ్లు**

**జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నిక ఆసక్తిని కలిగిస్తోంది**

**తెలంగాణ మాత్రమే కాదు ఏపీ ప్రజలు కూడా ఈ ఎన్నికను ప్రత్యేకంగా చూస్తున్నారు.**

**ఏ పార్టీ ఎలాంటి హామీలు ఇచ్చింది?**

**క్షేత్రస్థాయిలో పరిస్థితి ఎలా ఉంది?**

**అనే అంశాల మీద తెలంగాణ వారి కంటే, ఏపీ ప్రజలు ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు.**


**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నిక ఆసక్తిని కలిగిస్తోంది. తెలంగాణ మాత్రమే కాదు ఏపీ ప్రజలు కూడా ఈ ఎన్నికను ప్రత్యేకంగా చూస్తున్నారు. ఎందుకంటే ఈ నియోజకవర్గంలో ఏపీ నుంచి వచ్చిన వారు అధికంగా ఉన్నారు.. అందువల్లే ఎవరు గెలుస్తారు? ఎవరికి ఎక్కువ ఓట్లు పడతాయి? ఏ పార్టీ ఎలాంటి హామీలు ఇచ్చింది? క్షేత్రస్థాయిలో పరిస్థితి ఎలా ఉంది? అనే అంశాల మీద తెలంగాణ వారి కంటే, ఏపీ ప్రజలు ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు.ఏపీ నుంచి చాలామంది ఇప్పటికే జూబ్లీహిల్స్ ప్రాంతానికి వచ్చారు. అలాగని వారు సర్వే సంస్థలలో - మిగతా3లో

### తెలంగాణ స్పీకర్‌పై సుప్రీంకోర్టులో

# కోర్టుధిక్కార పిటిషన్





**ఎమ్మెల్యేల ఫిరాయింపులపై చర్యలు తీసుకోలేదని ఆరోపణ**

**అత్యవసర విచారణ జరపాలని కోరిన బీఆర్ఎస్ న్యాయవాది**

**విచారణకు మరింత గడువు కోరిన స్పీకర్ కార్యాలయం**

**హైదరాబాద్**

తెలంగాణ రాజకీయాలు మరోసారి సుప్రీంకోర్టుకు చేరాయి. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడంలో జాప్యం చేస్తున్నారంటూ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టులో ధిక్కార పిటిషన్‌ను దాఖలు చేసింది. గతంలో అత్యున్నత న్యాయస్థానం నిర్దేశించిన మూడు నెలల గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని, ఇది కోర్టు ఆదేశాలను ధిక్కరించడమేనని పిటిషన్‌లో పేర్కొంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తరఫున ఈ పిటిషన్ దాఖలైంది. మరోవైపు, ఎమ్మెల్యేలపై విచారణకు సంబంధించి తమకు మరింత గడువు - మిగతా3లో



## భారత్ చుట్టూ ఉగ్రవాద విస్తరణకు పాక్ కుట్ర

- సరిహద్దులకు కొన్నికిలోమీటర్ల దూరంలో ఉగ్రస్థావరాల ఏర్పాటుకు సన్నాహాలు
- ఆపరేషన్ సిందూర్ తర్వాత వేగవంతమైన కార్యకలాపాలు
- సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను పెంచిన నిఘా వర్గాలు

### కాంగ్రెస్‌కు జూబ్లీహిల్స్

# ఓటర్లు బుద్ధి చెబుతారు

**రేవంత్ రెడ్డి ఎన్ని డ్రామాలు ఆడినా..**

**జూబ్లీహిల్స్ ఓటర్లు ఎవరికి ఓటేయాలో ముందే నిర్ణయించుకున్నారు**

**కాంగ్రెస్ పార్టీ మద్యం, డబ్బును విచ్చలవిడిగా పంపిణీ చేస్తోంది**

**లక్షకు పైగా చీరలు, మిక్సీలను ఓటర్లకు ఎరగా వేస్తోంది**

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని కలిసి ఫిర్యాదు చేసినట్లు వెల్లడి**



**హైదరాబాద్**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇష్టారాజ్యంగా మద్యాన్ని ప్రవహింపజేస్తూ, విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేస్తుందని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. లక్షకు పైగా చీరలు, మిక్సీ గ్రైండర్లను పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. వీటన్నింటికీ సంబంధించిన ఫొటోలు, వీడియో ఆధారాలను ఎలక్షన్ కమిషన్‌కు సమర్పించామని తెలిపారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను కోరామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి డబ్బులు పంపిణీ చేయడంపై హైదరాబాద్ బీఆర్కే భవన్‌లో సీఈవో సుదర్శన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంతమంది పోలీసులు, ఇతర అధికారులు - మిగతా3లో




## కర్ణాటకలో సీఎం మార్పు?

- సిద్ధరామయ్యకు అపాయింట్‌మెంట్ ఇవ్వని కాంగ్రెస్ అధిష్ఠానం!
- కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై జోరుగా ప్రచారం
- కాంగ్రెస్ పెద్దలతో సమావేశమయ్యేందుకు సమయం కోరిన సిద్ధరామయ్య
- ఆ సమావేశం అవసరం లేదన్న కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం

### ప్రజా కవి అందెశ్రీ

# అస్తమయం

- రేబర్తిలో అలుముకున్న విషాద ఛాయలు
- 'జయ జయహే తెలంగాణ' గీత రచయిత అందెశ్రీ ఇకలేరు
- హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి
- ఆయన రాసిన 'జయ జయహే తెలంగాణ'కు రాష్ట్ర గీతంగా గుర్తింపు
- తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ
- పాఠశాల విద్య లేకుండానే కవిగా గొప్ప పేరు సాధించిన వైనం
- 'మాయమైపోతున్నడమ్మా' పాటతో విస్తృత ప్రజాదరణ
- అందెశ్రీకి ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు... సీఎం రేవంత్ ఆదేశాలు
- అందెశ్రీ మృతిపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి
- ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని ఆదేశం



**మద్దూరు (ధూళిమిట్ట )**

తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రజా కవి, గాయకుడు డాక్టర్ అందెశ్రీ గుండెపోటుతో సికింద్రాబాద్ గాంధీ దవాఖానాలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. అందెశ్రీ((64)) మృతితో ఆయన స్వగ్రామమైన సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో విషాద ఛాయలు - మిగతా3లో

## బీహార్‌లో రెండో దశ పోలింగ్‌కు సర్వం సిద్ధం

- భద్రత కట్టుదిట్టం
- మొదటి దశలో 121 స్థానాల్లో పోలింగ్
- మిగిలిన 122 స్థానాలకు రెండో దశలో పోలింగ్
- పోలింగ్ నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు
- మొత్తం 4 లక్షల మంది పోలీసులు, పారా మిలిటరీ బలగాలు



# ఏపీ, రాజస్థాన్ ప్రమాదాలను సుమోటోగా స్వీకరించిన 'సుప్రీం'



ఇటీవల ఆంధ్రప్రదేశ్, ఏపీలో ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగిన విషయం తెలిసిందే. రాజస్థాన్‌లో రోడ్డు ప్రమాదంలో ఈ ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. ఏపీలో బస్సు దహనమై మరో 19 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. రెండు ఘటనలను సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది. జస్టిస్ జేకే మహేశ్వరి, విజయ్ విష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం జాతీయ రహదారుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేసింది. రాజస్థాన్‌లోని జాతీయ రహదారులపై ఉన్న ధాబాలు, ఇతర సంస్థల సంఖ్యను వివరిస్తూ రెండువారాల్లోగా వివరణాత్మక స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేయాలని భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ని ఆదేశించింది. రహదారి పరిస్థితులపై నివేదికను కూడా ఇవ్వాలని చెప్పింది. ఈ కేసులో సీనియర్ న్యాయవాది ఏఎస్ నాదకర్ణిని అమికస్ క్యూరీగా నియమించిన ధర్మాసనం.. స్టేటస్ నివేదికను దాఖలు చేయడానికి రాజస్థాన్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని పార్టీగా చేర్చాలని ఆదేశించింది. రాజస్థాన్ ప్రభుత్వం తరపున హాజరైన అదనపు అడ్వకేట్ జనరల్ శివ్ మంగళ్ శర్మ.. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కోర్టుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. అలాగే, కర్నూలు రోరడ్డు ప్రమాదాన్ని సైతం కోర్టు పరిగణలోకి తీసుకుంది. జాతీయ రహదారి భద్రత, రోడ్డు పక్కన ఉన్న నిర్మాణాల నియంత్రణ కోసం సమన్వయ విధానం అవలంభించడానికి ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని పార్టీగా చేయాలని ఆదేశించింది. దేశంలో రోడ్డు ప్రమాదాలు ఆందోళన రేకెత్తిస్తున్నాయి. నిత్యం వందల సంఖ్యలో ప్రమాదాలు జరుగుతుండగా.. ఇందులో ప్రయాణికులకు ప్రాణసంకటంగా మారాయి. తీ క్రమంలో సుప్రీంకోర్టు ప్రమాదాలపై దృష్టి సారించింది. నేషనల్ హైవేలపై ప్రమాదాలు కేవలం డ్రైవింగ్ లోపాలు మాత్రమే కాకుండా.. అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల జరుగుతున్నట్లుగా కోర్టు పేర్కొంది. ఈ క్రమంలో ఈ వ్యవహారంపై ద్విసభ్య ధర్మాసనం స్పందించింది. రోడ్ల పక్కన అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన దాబాలు, టీ దుకాణాలు, లారీ పార్కింగ్ కేంద్రాలు ప్రమాదాలకు కారణమని పేర్కొంది. అదే సమయంలో రహదారుల నిర్వహణలో కాంట్రాక్టర్లు, స్థానిక అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లుగా పేర్కొంది. రోడ్లపై గుంతలు, లైటింగ్ లేకపోవడం, రోడ్డు పక్కన సరైన రక్షిత గోడలు లేకపోవడం వల్లే ప్రమాదాల తీవ్రత మరింత పెంచుతున్నట్లుగా అభిప్రాయపడింది. ఈ క్రమంలోనే ఏపీ, రాజస్థాన్ ప్రమాదాలపై సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని విచారణ చేపట్టింది. ఇందులో భాగంగా రహదారుల పరిస్థితిపై, భద్రతా చర్యలు, ప్రమాదాలకు కారణాలపై పూర్తి నివేదికను ఇవ్వాలని ఆదేశించింది. రోడ్ల పక్కన అనుమతి లేకుండా ఉన్న దాబాలు, హోటళ్లు, వర్క్‌షాప్‌లు ఎన్ని ఉన్నాయో సమగ్రంగా సర్వే చేయాలని ఆదేశించింది. రహదారుల నిర్మాణం, నిర్వహణ విషయంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా? లేదా? అన్న అంశంపై సైతం దృష్టి సారించింది. ప్రమాణాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. రోడ్ల నిర్వహణ అనేది నిర్మాణ మాత్రమే కాదని.. ప్రజల భద్రతకు సంబంధించిందని ధర్మాసనం స్పష్టం చేసింది.

# అన్ని విద్యాసంస్థల్లో వందేమాతరం తప్పనిసరి.. యూపీ సీఎం ప్రకటన



ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల్లో ఇక నుంచి వందేమాతరం గేయాలాపనను తప్పనిసరి చేస్తున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలలో వందేమాతరం పాడటం తప్పనిసరి చేస్తున్నట్లు పేర్కొన్నారు. గోరఖ్‌పూర్‌లో 'ఏక్తా యాత్ర' పేరుతో నిర్వహించిన సామూహిక వందేమాతరం గేయాలాపన కార్యక్రమంలో ఆయన ఈ మేరకు ప్రకటన చేశారు. విద్యాసంస్థల్లో జాతీయ గీతాలాపన చేయడంవల్ల విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే దానిపై గౌరవం, దేశభక్తి ఏర్పడుతాయని ప్రకటనలో పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన 'వందేమాతరం' గేయానికి నవంబర్ 7తో 150 ఏళ్లు పూర్తయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. కాగా ఈ గేయాన్ని 1875 నవంబర్ 7న కించంద్ర ఛటర్జి రాశారు. ఈ గేయం తొలిసారి ఛటర్జి రాసిన 'ఆనంద్ మఠ్' నవలలో ప్రచురితమైంది. శుక్రవారం ఢిల్లీలో నిర్వహించిన వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. వందేమాతరం గేయం ఒక స్వప్నం, ఒక సంకల్పం, ఒక మంత్రమని అన్నారు. ఈ శబ్దం ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని, భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుందని పేర్కొన్నారు.

# మా డీప్‌ఫేక్ ఫొటోలూ చూశాం ఏఐ దుర్వినియోగంపై సీజేఐ



**ఢిల్లీ:** ఈ ఆధునిక సాంకేతిక యుగంలో చాలా మంది ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యల్లో డీప్‌ఫేక్ ఒకటి. వాయిస్ క్లోనింగ్, డీప్‌ఫేక్, చాట్‌బాట్ ఫిషింగ్ వంటి టూల్స్, యాప్స్‌ను ఉపయోగించి దీని ద్వారా సైబర్ నేరగాళ్లు తేలికగా మోసాలకు పాల్పడుతున్నారు. ఈ డీప్‌ఫేక్ ఫొటోలపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ సైతం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఏఐ దుర్వినియోగం న్యాయవ్యవస్థపై కూడా పెరుగుతుండడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎందరో న్యాయమూర్తులు, న్యాయవాదుల మార్ఫింగ్ చిత్రాలు కూడా తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఏఐ దుర్వినియోగం విషయంలో న్యాయవాదులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సాధారణ ఏఐకి, జెన్ ఏఐకి మధ్య చాలా వ్యత్యాసముందని..జెన్ ఏఐని న్యాయవ్యవస్థలోకి వస్తే అది ఉనికిలో లేని చట్టాలను కూడా రూపొందిస్తుందని న్యాయవాది కార్తికేయ రావల్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. దీని వల్ల న్యాయ వ్యవస్థలో అస్పష్టత నెలకొంటుందని.. కాబట్టి న్యాయ సంస్థలలో జనరేటివ్ ఏఐ వినియోగాన్ని నియంత్రించడానికి మార్గదర్శకాలను రూపొందించేలా ఆదేశాలు జారీ చేయాలని సుప్రీం కోర్టును కోరారు. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ బి.ఆర్. గవాయ్ ధర్మాసనం సోషల్ మీడియాలో తమ డీప్ ఫేక్ ఫొటోలు కూడా ఉండడం చూసి ఆందోళనకు గురైనట్లు పేర్కొంది. ఈ కేసుపై విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

ఏఐ అనేది మనిషి మెదడు లాగా ఆలోచించి, నేర్చుకుని, సమస్యలు పరిష్కరించే టెక్నాలజీ. కానీ జనరేటివ్ ఏఐ కేవలం మనం అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పడమే కాకుండా కొత్త విషయాలను సృష్టిస్తుంది. దానికి ఒక్క మాట చెప్పగానే ఎటువంటి సమాచారం ఇవ్వకపోయినా కథలు రాస్తుంది. ఫోటోలు, వీడియోలు రూపొందిస్తుంది. పాటలు కంపోజ్ చేస్తుంది. ఎటువంటి కొత్త విషయాలనైనా సొంతంగా సృష్టించగలుగుతుంది.

# ఐదేళ్ల విరామం తర్వాత భారత్-చైనా మధ్య ఫ్లైట్ సర్వీస్

చైనా ఈస్ట్రన్ ఎయిర్‌లైన్స్ సంస్థ ఆదివారం షాంఘై-ఢిల్లీ విమాన సర్వీసును ప్రారంభించింది. 95 శాతం ఆక్యుపెన్సీతో ఈ విమానం నడిపింది. ఐదేళ్ల విరామం తర్వాత భారత్‌కు నేరుగా విమాన సర్వీసులను నడుపుతున్న చైనా తొలి విమానయాన సంస్థగా ఈస్ట్రన్ ఎయిర్‌లైన్స్ నిలిచింది. ఎంయూ 563 విమానం.. 248 మంది ప్రయాణికులతో షాంఘైలోని పుడాంగ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయల్దేరింది. భారత్‌కు చెందిన ఇండిగో సంస్థ సోమవారం నుంచి ఢిల్లీ-గువాంగ్‌ఝౌకు విమాన సర్వీసులను నడపనుంది. షాంఘై-ఢిల్లీ మార్గం అత్యంత కీలకమైనది. ఈ నూతన విమాన సర్వీసువల్ల రెండు దేశాల మధ్య వాణిజ్య, ఆర్థిక, సాంస్కృతిక సంబంధ రాకపోకలు పెరుగుతాయని చైనా అధికారిక 'గ్లోబల్ టైమ్స్' పత్రిక పేర్కొంది. కొవిడ్-19 మహమ్మారి కారణంగా 2020లో రెండు దేశాల మధ్య విమాన సర్వీసులు నిలిచిపోయాయి. ఆ తర్వాత కరోనా ప్రభావం తగ్గినా తూర్పు లధఖ్‌లో ఉద్రిక్తతలవల్ల విమాన సర్వీసుల పునరుద్ధరణ సాధ్యం కాలేదు. ఈ క్రమంలో నవంబర్ 26న రెండు దేశాల మధ్య విమాన రాకపోకలు తిరిగి ప్రారంభమయ్యాయి. నాడు కోల్‌కతా నుంచి బయల్దేరిన ఇండిగో విమానం గువాంగ్‌ఝౌలో దిగింది.




## భారత్ చుట్టూ ఉగ్రవాద విస్తరణకు పాక్ కుట్ర



భారత్ చుట్టూ ఉగ్రవాదాన్ని విస్తరించేందుకు పాకిస్థాన్ కుట్రలు పన్నుతుందని భారత నిఘా వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం భారత సరిహద్దు దేశాలైన నేపాల్, బంగ్లాదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఉగ్ర నివాసాలు, శిక్షణ కేంద్రాలను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. బంగ్లాదేశ్, నేపాల్ సరిహద్దులకు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉగ్ర స్థావరాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు భారత ఇంటెలిజెన్స్‌ను ఉటంకిస్తూ ఆంగ్ల మాధ్యమ వార్తా సంస్థలు పేర్కొన్నాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ కార్యకలాపాలు మరింత వేగవంతమైనట్లు తెలుస్తోంది. ఉగ్రవాద శిక్షణ పొందే వారి కోసం బంగ్లాదేశ్, నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో కొత్త శిక్షణ శిబిరాలు, నివాస సముదాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. సరిహద్దులోని రాష్ట్రాల్లో ఇటీవల ఉగ్రవాద సంస్థలకు చెందిన వారిని అరెస్టు చేయగా, వారి విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను పెంచినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. పొరుగు దేశాల్లో విదేశీ నిధులతో ఏర్పాటవుతున్న పలు ప్రాజెక్టులపై కూడా నిఘా ఉంచినట్లు పేర్కొన్నాయి. లష్కరే తోయిబా, జైష్ ఏ మహమ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలు నేపాల్‌లో తమ సంస్థలను విస్తరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ఆల్-ఖైదా, ఐసిస్ గత ఐదు నెలలుగా బంగ్లాదేశ్‌లో తమ కార్యకలాపాలను విస్తరించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశాయని తెలిపాయి. ఇందులో భాగంగా పాక్‌లోని పలు ప్రాంతాల నుంచి బంగ్లాదేశ్‌కు, నేపాల్‌కు నిరంతర వలసలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నాయి. ఆయా దేశాల్లో ఉగ్రవాద శిబిరాల నిర్మాణాలకు, నిర్వహణకు అవసరమైన నిధులను టర్కీ సమకూరుస్తున్నట్లు సమాచారం. ఢాకాలోని జమాత్-ఈ-ఇస్లామీ కార్యాలయం పునరుద్ధరణకు టర్కీ నిఘా సంస్థ నిధులు సమకూర్చినట్లు కూడా ఈ నిఘా వర్గాలు వెల్లడించాయి.

## కర్ణాటకలో సీఎం మార్పు?



**ఢిల్లీ:** ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాల నేపథ్యంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని సమాచారం. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందనే ప్రచారం కొంతకాలంగా జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీ.కె. శివకుమార్ బెంగళూరు, ఢిల్లీల మధ్య పర్యటిస్తున్నారు. నవంబర్ చివరి నాటికి రాష్ట్ర రాజకీయాల్లో మార్పులు చోటుచేసుకుంటాయనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సిద్ధరామయ్య మరోసారి ఢిల్లీకి వెళ్లనున్నారు. ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పెద్దలతో సమావేశమయ్యేందుకు ఆయన సమయం కోరగా, ఆ సమావేశం అవసరం లేదని కాంగ్రెస్ అధిష్ఠానం ఆయనకు స్పష్టం చేసిందని తెలుస్తోంది. కేంద్ర నాయకత్వం సమయం ఇవ్వడానికి నిరాకరించినప్పటికీ, సిద్ధరామయ్య తన ప్రభుత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు. మరో రెండున్నరేళ్లు తమ పార్టీయే అధికారంలో ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్‌కే ప్రజలు ఓటు వేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం, కర్ణాటకలో జరిగిన ఓ సభలో సిద్ధరామయ్య మాట్లాడుతూ, తన ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం ఉందని, రాబోయే రెండున్నరేళ్లూ తామే అధికారంలో ఉంటామని, తదుపరి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌దే విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, సిద్ధరామయ్య శిబిరానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులు ఢిల్లీలో సమావేశమయ్యారు. ఆయన సోదరుడు, కొప్పల్ ఎంపీ రాజశేఖర్ హిట్నాల్ తన నివాసంలో విందు ఏర్పాటు చేశారు. ఇది పేరుకే విందు అయినా.. అంతర్గతంగా సిద్ధరామయ్య బల ప్రదర్శనగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## బీహార్‌లో రెండో దశ పోలింగ్‌కు సర్వం సిద్ధం



బీహార్‌లో రెండో దశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొదటి దశలో 121 స్థానాల్లో పోలింగ్ జరుగగా.. మిగిలిన 122 స్థానాలకు రెండో దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ దశలో మొత్తం 1302 మంది అభ్యర్థులు తమ భవితవ్యాన్ని పరీక్షించుకోనున్నారు. సుమారుగా 4 కోట్ల మంది ఓటర్లు వారి గెలుపోటములను నిర్ధారించనున్నారు. రెండో దశలో భాగంగా పశ్చిమ చంపారన్, తూర్పు చంపారన్, సీతామర్హి, మధుబని, సుపౌల్, అరేరియా, కిషన్‌గంజ్ తదితర జిల్లాల్లో పోలింగ్ జరుగనుంది. పోలింగ్ నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు చేశారు. మొత్తం 4 లక్షల మంది పోలీసులు, పారా మిలిటరీ బలగాలను ఇందుకు వినియోగించారు. ఇప్పటికే సిబ్బంది పోలింగ్‌కు అవసరమైన సామాగ్రితో సంబంధిత బూత్‌లకు చేరుకున్నారు. తొలి దశలో మాదిరిగా ఈ దిశలో కూడా నితీశ్ సర్కారులోని పలువురు మంత్రులు, ముఖ్య నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ ఎన్నికల్లో మహాగఠ్‌బంధన్, ఎన్డీయే కూటమిల మధ్యనే ప్రధాన పోటీ నెలకొని ఉంది. వీరితోపాటు కొత్తగా ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీ, లాలూ యాదవ్ పెద్దకుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ నేతృత్వంలోని జన్‌శక్తి జనతాదళ్ పార్టీ బరిలో నిలిచాయి.

## ఢిల్లీలో భారీ పేలుడు



**ఢిల్లీ:** ఎర్రకోట వద్ద భారీ పేలుడు కలకలం సృష్టించింది. ఎర్రకోట వద్ద కారులో భారీ పేలుడు ధాటికి ఐదుకార్లు ధ్వంసమయ్యాయి. పలువురికి గాయాలయ్యాయి. పేలుడుపై ఢిల్లీ అగ్నిమాపక శాఖ అధికారిక ప్రకటన సైతం చేసింది. సోమవారం సాయంత్రం ఎర్రకోట మెట్రో స్టేషన్‌లోని గేట్ నెం. 1 సమీపంలో కారులో పేలుడు సంభవించినట్లు సమాచారం అందింది. ఆ తర్వాత మూడు నాలుగు వాహనాలు కూడా అగ్నికి ఆహుతయ్యాయి'అని వెల్లడించింది. ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుంది.

# ప్రజా కవి అందెశ్రీ అస్తమయం

మొదటిపేజీ తరువాయి

అలుముకున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రేబర్తి గ్రామానికి చెందిన అందే బొడ్డయ్య, ఎల్లమ్మ దంపతులకు ముగ్గురు సంతానం ఇద్దరు కుమారులు, ఒక కూతురు, వీరిలో ఒకరు అందె ఎల్లయ్య( అందెశ్రీ) చిన్ననాటి నుండి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నాడు. తన తండ్రి బుడ్డయ్య గ్రామానికి చెందిన జక్కిరెడ్డి మల్లారెడ్డికి పశువుల కాపరిగా జీతం ఉంచాడు.

అందెశ్రీ కలం నుంచి జాలువారిన 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర అధికారిక గీతంగా గుర్తించిన విషయం తెలిసిందే. తన పాటలు, రచనలతో ఆయన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఉద్యమ సమయంలో ఆయన గీతాలు ప్రజల్లో స్ఫూర్తిని రగిలించాయి.

ఎటువంటి పాఠశాల విద్య అభ్యసించకుండా, కేవలం తన ప్రతిభతోనే గొప్ప కవిగా అందెశ్రీ పేరు తెచ్చుకున్నారు. ఆయన రాసిన 'మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు' అనే గీతం తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఈ పాట ఆయనకు విస్తృతమైన కీర్తిని తెచ్చిపెట్టింది. అందెశ్రీ మృతి పట్ల పలువురు ప్రముఖులు, సాహితీవేత్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఆయన మరణం తెలుగు సాహిత్య లోకానికి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు.

**కూలీ నుంచి గేయ రచయి వరకు..**

అక్కడ నుండి అదే గ్రామానికి చెందిన ఎండీ మునీర్ వద్ద కూడా అందెశ్రీ పశువుల కాపరిగా జీతం ఉన్నాడు. జీతం చేస్తూనే మేస్త్రి పని నేర్చుకొని నిజామాబాద్ జిల్లాకు వలస కూలిగా వెళ్లి అక్కడ పనిచేశాడు. 1980 సంవత్సరంలో తిరిగి రేబర్తి గ్రామానికి వచ్చి అక్కడనుండి చేర్యాల ప్రాంతానికి మేస్త్రి పని చేశాడు. నాడు వరంగల్ జిల్లా(%ఔఖీఉఅస్త్రుశ్రీ%) అదనపు కలెక్టర్ చేర్యాలలో పాటలు, సాహిత్య పోటీలు నిర్వహించడంతో ఆ పోటీలలో మొట్టమొదటగా పాల్గొని మొదటి బహుమతి పొందాడు. 1987లో రేబర్తి సొసైటీ డైరెక్టర్‌గా గెలుపొందాడు. చేర్యాల మండలం బండపల్లి గ్రామానికి చెందిన మల్లవ్వ తో వివాహం జరిగింది. వీరికి నలుగురు సంతానం.

**సమాజాన్ని మేలుకొల్పేలా**

ముగ్గురు కుమార్తెలు. ఒక కుమారుడు ఉన్నాడు. అప్పటి నుండి పాటలు రాస్తూ హైదరాబాద్‌కు కుటుంబంతో తరలి వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. కాగా, శృంగేరి మఠానికి సంబంధించిన స్వామీ శంకర్ మహారాజ్ ఇతను పాడుతుండగా విని ఇతడిని చేరదీసాడు. నాటి నుంచి నేటి వరకు ఆయన కలం నుంచి సమాజాన్ని మేలుకొల్పే ఎన్నో గేయాలు వెలువడ్డాయి. తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ పాటలు ఉద్యమాన్ని ఉర్రూలూగించాయి. సినీ నటుడు నారాయణ మూర్తి ద్వారా వచ్చిన విప్లవాత్మక సినిమాల విజయం వెనుక ఈ పాటలున్నాయి. తెలంగాణ, ప్రకృతి లాంటి అంశాలపై గేయరచన చేసారు. అందెశ్రీ మృతితో రేబర్తిలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఊరితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని స్థానికులు కంటతడి పెట్టుకున్నారు.

**అందెశ్రీకి ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు...**

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ (64) ఆయన మృతిపట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావును ఆదేశించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో అందెశ్రీ ఇవాళ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు ఆయన్ను వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించారు. అయితే, ఆసుపత్రికి తీసుకువచ్చే లోపే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అందెశ్రీ ఆకస్మిక మరణం పట్ల సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన అంత్యక్రియలను అధికార లాంఛనాలతో జరిపించాలని సీఎస్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు వెంటనే విడుదల చేసి, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి ఆదేశించారు.

పూడ్చలేని లోటు... అందెశ్రీ అస్తమయంపై మోదీ ట్వీట్

తెలంగాణ రాష్ట్ర ఐకానిక్ గీతం "జయ జయ హే తెలంగాణ" రచయిత, ప్రఖ్యాత కవి అందె శ్రీ ఆకస్మిక మరణంపై ప్రధానమంత్ర నరేంద్ర మోదీ సంతాపం వెలిబుచ్చారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో ఒక సందేశాన్ని పోస్ట్ చేశారు. "అందెశ్రీ మరణం మన సాంస్కృతిక, మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు. ఆయన ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయి. ఒక గొప్ప కవి, మేధావి అయిన ఆయన, ప్రజల పోరాటాలకు , ఆకాంక్షలకు ,అకుంఠిత స్ఫూర్తికి గొంతుకగా నిలిచారు. ఆయన పదాలకు హృదయాలను కదిలించే శక్తి, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను ఏకం చేసే శక్తి,ప్రజల సాంఘిక హృదయస్పందనకి రూపం ఇచ్చే శక్తి ఉన్నాయి. ఆయన సామాజిక స్పృహను, సాహితీ సౌందర్యంతో మిళితం చేసిన విధానం అద్వితీయం. వారి కుటుంబసభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. ఓం శాంతి.' అంటూ ట్వీట్ చేశారు.

కాగా సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని నివాసంలో అనారోగ్యానికి గురైన అందెశ్రీని కుటుంబ సభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. తెలంగాణకు ఇది విచారకరమైన రోజు అంటూ పలువురు సాహిత్య, సంగీత అభిమానులు సంతాపం తెలిపారు. శక్తివంతమైన మాటల ద్వారా తెలంగాణకు ఆత్మీయ స్వరాన్ని అందించిన కవి అందెశ్రీ మరణం పట్లపై పలువురురాజకీయ ప్రముఖులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన రచనలు తరతరాలుగా స్ఫూర్తినిస్తాయంటూ అందెశ్రీ కుటుంబానికి, అభిమానులకు హృదయపూర్వక సంతాపం తెలిపారు.

# ఛాంబర్ ఎన్నికల కోసం కసరత్తులు

**ఖమ్మం :** 'ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్' ఖమ్మం పట్టణ వ్యాపార వర్గాలకు సంబంధించిన ఓ సంఘం. దీని పరిధిలో 18 వ్యాపార వర్గాలు, వీటికి సంబంధించిన సభ్యులు 1305. మూడేళ్లకు ఓ సారి ఈ సంఘానికి ఎన్నికలు జరుగుతాయి. ఈ లెక్కన వీటికి సంబంధించిన ఎన్నికల తంతు నామమాత్రమే అనుకో వాలి. కానీ, దీనికోసం పోటీ పడబోయే ఆయా వర్గాల హడావిడి మినీ సార్వత్రిక ఎన్నికలను తలపిస్తున్నాయి.గెలుపు కోసం ఆయా వర్గాలు పోటీ పడుతూ, తీవ్రస్థాయిలో ప్రచారం చేస్తున్నాయి. అయితే ఇందులో ఓ వర్గం మాత్రం గెలుపే ధ్యేయం గా వింత పోకడలు పోతోంది. ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు 'మందు, విందు' అంటూ అడ్డదారులు తొక్కుతోంది. ఇందుకోసం చీకటి పడగానే ప్రత్యేక ఏర్పాట్లు చేసి భారీగానే ఖర్చు పెడుతోంది. సదరు వర్గం వ్యవహారాన్ని చూస్తున్న కొంతమంది విస్మయం వ్యక్తం చేస్తున్నారు. 'చిన్నపాటి పదవుల కోసం ఈ స్థాయిలో దిగజారాలా?' అనే విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. మూడేళ్లకు ఓసారి జరిగే ఎన్నికల్లో ప్రధాన పానెల్ కు సంబంధించిన ఎన్నికే ముఖ్యమైనది. ఆ తరువాత దిగుమతి శాఖ కు ప్రాముఖ్యం ఉంటుంది. మిగతా శాఖలకు సంబంధించిన ఎన్నిక నామ మాత్రమే! ప్రధాన పానెల్ కు ఎన్నికల కోసం రెండు వర్గాలు ప్రధానంగా పోటీ పడుతున్నాయి. ఈ ప్యానెల్ లోనే అధ్యక్ష, ఉపాధ్యక్ష, సెక్రటరీ, ట్రెజరర్ల పదవులు ఉండటం, వీటికి ఎన్నికైన వారి చేతిలోనే ఛాంబర్ అధికారాలు ఉండటమే కాకుండా ఆయా శాఖల్లో, ముఖ్యంగా గ్రెయిన్ మార్కెట్లో పలుకుబడి ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. దీంతో ప్రధాన పానెల్ ను ఎలాగైనా దక్కించుకోవాలని ఈ రెండు వర్గాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. సంఘం ఓటర్లను కలిసి తమకే ఓటు వేయాలని వేడుకోవడంతోపా టు, ప్రచార చిత్రాలను, బ్యానర్లను ప్రధాన మార్కెట్ కూడళ్లలో ఏర్పాటు చేసి గెలుపు కోసం ఆరాటపడుతున్నాయి. వీరి ప్రచారంతో త్రీ టౌన్ లోని గాంధీ చౌక్, గ్రెయిన్ మార్కెట్ ప్రాంతమంతా హడావుడిగా కనిపిస్తోంది. ప్రధాన పానెల్ కు పోటీ పడుతున్న ఓ వర్గం ఛాంబర్ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని కసితో అడ్డదారుల్లో వెళ్లేందుకు ప్రయత్నిస్తోందని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. నామినేషన్ వేసిన రెండో రోజు నుంచే ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు ఎత్తులు వేసింది. మందు పార్టీలు ఏర్పాటు చేసి విందులు చేసింది. ఈ విష యం బయటకు పొక్కడంతో తమ ప్యానెల్ కు చెడ్డ పేరు వస్తోందని, దీనివల్ల తమ ఓటు బ్యాంకు కి చిల్లు పడే అవకాశం ఉందని భావించి వేరే మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. నేరుగా మందు పార్టీ అని కాకుండా జన్మదిన వేడుకల ముసుగులో మద్యం పార్టీలు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం.ఇందుకోసం ఛాంబర్ ఓటర్లలో ఎవరిదైనా పుట్టినరోజు ఉందేమోనని ఆరా తీసి, వారి పేరిట సాయంత్రం మందు పార్టీకి సదరు వర్గం




సన్నాహాలు చేస్తోంది. ఆ రోజు జన్మదినం జరుపుకునే వారిని తాము నిర్ణయిం చిన చోటుకి సాయంత్రం పిలిపించి, వారితో కేకు కోయించి సంబరాలు చేస్తున్నారు. ఆ తర్వాత సంబరాలకు వచ్చిన వారిని మందు, విందుల్లో ముంచి తేల్చుతున్నారు. ఈ మందు పార్టీకి ఓటర్లలో ఎవరిని ఆహ్వానించాలో ఉదయమే నిర్ణయించి, వారికి రహ స్యంగా సమాచారం అందించడమే కాకుం డా, వారంతా తామిచ్చే పార్టీకి కచ్చితంగా హాజరయ్యేలా జాగ్రత్తలు తీసుకుంటు న్నారు. ఇందుకు ప్రతిరోజు రూ. 70 వేల నుంచి రూ. లక్ష వరకు ఖర్చు చేస్తున్నట్లు సమాచా రం. దీనికి సంబంధించిన ఖర్చును సదరు వర్గం తరఫున పోటీపడే వారు వాటాలు వేసుకొని భరిస్తున్నట్లు తెలుస్తోంది. ఛాంబర్ ఎన్నికలకు పోటీ పడుతున్న వారంతా వ్యాపారులే! వీరంతా తమ పెట్టుబడి మీద 10% నష్టాన్ని కూడా భరిం చడానికి ఒప్పుకోరు. లాభం లేనిదే రూపా యి కూడా ఖర్చు చేయరు. అలాంటిది సదరు వర్గం పార్టీల పేరిట ఎన్నికల నాటికి (నవంబర్ 16) చేసే ఖర్చు దాదాపు రూ.20 నుంచి రూ.25 లక్షల మేర వస్తుందని అంచనా! కేవలం ఛాంబర్ పదవుల కోసం ఈ స్థాయిలో ఖర్చు చేస్తుండటంపై పలు సం దేహాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల్లో గెలి చి పదవులు దక్కితే, ఆ తర్వాత ఛాంబర్ కు వచ్చే ఆదాయం నుంచి తాము పెట్టిన ఖ ర్చును ఎలాగో ఒకలాగా రాబట్టుకోవచ్చనే భావనలో సదరు వర్గం ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఛాంబర్ ను తన గుప్పెట్లో పెట్టుకొని తమ వ్యాపారాలను ఇష్టరీతిన నిర్వహించుకునేందుకే ఈ వ్యవహారమంతా అనే విమర్శలు వినిపిస్తున్నాయి. సదరు వర్గం చేస్తున్న హడావుడి చూస్తుంటే ఈ అనుమానాలకు మరింత బలం చేకూరుతుందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ ప్యానెల్ నుంచి ప్రధాన పదవులకు పోటీ పడబోతున్న వారి పైన మొదటి నుంచి విమర్శలు ఉన్నాయి. ఈ ప్యానెల్ లోని ఓ వ్యక్తి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అక్రమాలకు పాల్పడ్డాడు అనే విమర్శలు ఉన్నాయి. ఇక దీనికి తోడు ఇతరత్రా వర్గాల్లో కాస్త మేనేజ్ చేయగలిగిన వ్యక్తులను చేరదీసి, తన వెంచర్లలో చీకటి వ్యవహారాలు చేయిస్తాడనే ప్రచారం ఉంది. సదరు వ్యక్తి గురించి తెలిసిన కొంతమంది వ్యాపారులు ఆయన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తుండడం గమనార్హం! ఇక పానెల్ మరో ప్రధాన సీటుకి పోటీ పడబోతున్న ఓ పెద్ద ఖరీదుదారు కమిషన్ వ్యాపారులను పీల్చి పిప్పి చేస్తాడనే ప్రచారం ఉంది. కటింగ్ బిల్లుల వ్యవహారంలో ఊరంతా ఓ పోకడైతే, సదరు వ్యాపారిది మరో దారి. కటింగ్ బిల్లుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తాడన్న ప్రచా రం ఉంది. సదరు పెద్ద వ్యాపారి కటింగ్ బిల్లు రేటుని తగ్గిస్తే, మిగతా వ్యాపారులు కూడా తగ్గిస్తారు. దీని వల్ల కమిషన్ వ్యాపారులకు కాస్త ఊరట కలుగుతుంది. కానీ ఈ పెద్ద వ్యాపారి కటింగ్ బిల్లు వ్యవహారంలో కాస్త కూడా పట్టు విడుపు ప్రదర్శించడని సమాచారం. ఇలా అక్రమ వ్యవహారాల్లో పాలు పంచుకునే వ్యక్తి, వ్యాపారుల గురించి కనీసం ప ట్టించుకోని వ్యక్తులు ఛాంబర్ పదవులకు ఎ లా పోటీ చేస్తారని, ఒకవేళ గెలిచినా వ్యాపార వర్గాలకు ఎలా న్యాయం చేస్తారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ఇసుక లేక ఆగిన నిర్మాణాలు

**నిజామాబాద్ :** ఇందిరమ్మ ఇళ్లకు జిల్లాలోఇసుక కటకట మొదలైంది. దీంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోతున్నాయి. ఇదే అదనుగా భావించిన కొందరు ఇసుక మాఫియా అదిక ధరలకు ఇసుకను విక్రయిస్తున్నారు. మంజీరా నీరు ప్రవహిస్తుండడంతో ఇసుక తెచ్చుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి ఇసుకను తరలిస్తున్న మంటూ కొందరు అక్రమంగా పర్మిషన్లు తీసుకుని ఇసుకను తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు.అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో లబ్ధిదారులు ఇంటి నిర్మాణం పూర్తి చేయకుండా మధ్యలోనే నిలిపివేస్తున్నారు. మరోపక్క ఉన్నతాధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చురుకుగా చేపట్టాలని కోరుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక లభించక ఇండ్లను మధ్యలోనే నిలుపుదల చేస్తున్నారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని నస్రుల్లాబాదులో పలువురు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పనులు నిలుపుదల చేశారు. ఇసుక అధిక ధరలకు విక్రయిస్తున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు.అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని లబ్ధిదారులు తెలిపారు. ఇసుక అక్రమంగా తరలించి ట్రిప్పుకు 5000 నుంచి 6000 రూపాయలకు విక్రయిస్తున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు. స్థానికా అధికారులతో కుమ్మక్కై ఇసుక దందా నిర్వహించే నిర్వాహకులు అధిక ధరలకు విక్రయిస్తుండడంతో ఇందిరమ్మ లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం మధ్యలోనే నిలుపుదల చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమంగా అధిక ధరలకు ఇసుకను విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకొని లబ్ధిదారులకు తక్కువ ధరకు తీసుకొని ఇప్పించాలని కోరుతున్నారు.

## కాంగ్రెస్‌కు జూబ్లీహిల్స్ ఓటర్లు బుద్ధి చెబుతారు

-మొదటిపేజీ తరువాయి

అధికార పార్టీకి తొత్తులుగా మారిపోయారని విమర్శించారు. వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు. అధికార పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా జూబ్లీహిల్స్ ఓటర్లు తెలివైన వారు అని.. తగిన రీతిలో కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న అన్ని విషయాలను ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకొచ్చామని తెలిపారు. సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలను ఈసీకి అందజేసి.. ఆయా బూత్‌ల్లో కేంద్ర బలగాలను పెట్టాలని కోరామన్నారు. ముఖ్యంగా మహిళా పోలీసు అధికారులు, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లను నియమించి, లోపలికి వెళ్లే ఓటర్ల ఐడెంటిటీని గుర్తించాలని.. ఆ తర్వాతే వారిని పోలింగ్ బూత్‌లోకి అనుమతించాలని కోరామని తెలిపారు. ఓటర్ ఐడీ గుర్తించకుండా ఓటర్లను పోలింగ్ బూత్‌లకు పంపించకూడదని సూచించారు.

మహిళా ఓటర్ల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని ఈసీని కోరామని హరీశ్‌రావు తెలిపారు. చాలావరకు ఫేక్ ఓటర్ ఐడీలను తయారుచేశారని.. దానికి సంబంధించిన వీడియోను ఎన్నికల ప్రధాన అధికారికి సమర్పించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగం, ఫేక్ ఐడీ కార్డుల వివరాలను ఎలక్షన్ అబ్జర్వర్లకు కూడా అందజేశామని పేర్కొన్నారు. తొత్తులుగా మారిన అధికారులపై తప్పకుండా చర్యలు చేపడతామని సీఈవో హామీ ఇచ్చారని తెలిపారు.

అధికారంలోకి వచ్చిన ఈ రెండేండ్లలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై రివ్యూ పెట్టలేదని.. ఇవాళ వాటిపై రివ్యూ పెట్టడం ఎందుకు అని హరీశ్‌రావు ప్రశ్నించారు. మొదటి అసెంబ్లీలోనే ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని ఆయన గుర్తుచేశారు. వాళ్లు అధికారంలోకి వచ్చాక ఎన్నోసార్లు కేబినెట్ సమావేశం జరిగిందని.. అసెంబ్లీ జరిగిందని తెలిపారు. కానీ ఈ ఆరు గ్యారంటీలపై ఏనాడూ రివ్యూ చేయలేదని అన్నారు. ఇప్పుడు ఆరు గ్యారంటీలపై రివ్యూ చేయడం జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేయడం కోసమే అని అన్నారు. జూబ్లీహిల్స్‌లో ఓటమి భయంతోనే సీఎం రేవంత్ రెడ్డి మోకాళ్లపై తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దివాలాకోరు రాజకీయాలు ప్రజలకు అర్థమయ్యాయని అన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని డ్రామాలు ఆడినా కాంగ్రెస్‌ను ఓడించాలని జూబ్లీహిల్స్ ఓటర్లు ముందే నిర్ణయించుకున్నారని వ్యాఖ్యానించారు.

## తెలంగాణ స్పీకర్‌పై సుప్రీంకోర్టులో కోర్టుధిక్కార పిటిషన్

-మొదటిపేజీ తరువాయి

కావాలని కోరుతూ స్పీకర్ కార్యాలయం సైతం ఇప్పటికే సుప్రీంకోర్టులో అదనపు పిటిషన్ దాఖలు చేయడం గమనార్హం. ఈ క్రమంలో, తమ ధిక్కార పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనాన్ని బీఆర్ఎస్ తరపు న్యాయవాది మోహిత్ రావు కోరారు. తమ కేసు విచారణకు రాకుండా అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన చీఫ్ జస్టిస్ గవాయ్... "నేను ఈ నెల 23న పదవీ విరమణ చేస్తున్నాను. ఆ తర్వాత నవంబర్ 24 నుంచి సుప్రీంకోర్టుకు సెలవులు" అని వ్యాఖ్యానించారు. వాదనలు విన్న అనంతరం, ఈ పిటిషన్‌పై విచారణను వచ్చే సోమవారం చేపడతామని ధర్మాసనం స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ పిటిషన్‌తో పాటు స్పీకర్ కార్యాలయం వేసిన అదనపు పిటిషన్‌పై కూడా సోమవారం విచారణ జరగడం ఖాయమైంది.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్: కిషన్‌రెడ్డి

**సికింద్రాబాద్:** శంషాబాద్ విమానాశ్రయం మాదిరిగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను తీర్చిదిద్దాలనేది తన ఆకాంక్ష అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం.. మీడియాతో ఆయన మాట్లాడారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను మెట్రో మార్గంతో అనుసంధానం చేస్తున్నట్లు చెప్పారు. " రూ.715 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు సాగుతున్నాయి. స్టేషన్‌ను 1.65 లక్షల చ.మీ మేర కొత్తగా నిర్మిస్తున్నాం. ఈ స్టేషన్‌కు నిత్యం 1.97లక్షల ప్రయాణికులు వస్తుంటారు. 2.70లక్షల మంది ప్రయాణికుల అవసరాలకు తగినట్లు నిర్మిస్తున్నాం. నడుస్తున్న రైళ్లు, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పనులు చేయాల్సి వస్తోంది. ఈ స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఉంటాయి. రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం జరుగుతోంది. 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు కూడా ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది డిసెంబర్‌లోపు ప్రధాని మోదీ చేతుల మీదుగా ఆధునిక సికింద్రాబాద్ స్టేషన్‌ను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం"అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## 3 పార్టీలకు టెన్షన్

-మొదటిపేజీ తరువాయి

పనిచేస్తున్న వ్యక్తులు కాదు. వారంతా జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలను అంచనా వేయడానికి ప్రధాన కారణం.. డబ్బు.. అలాగని వారికి ఇక్కడ ఓట్లు కూడా లేదు. ఇక్కడికి రావడానికి, క్షేత్రస్థాయిలో పర్యటించడానికి.. పార్టీల గురించి వాకబు చేయడానికి ప్రధానమైన కారణం ఒకటుంది.జూబ్లీహిల్స్ ప్రాంతంలో అనేక హోటల్స్.. లాడ్జిలలో చాలామంది దిగడానికి ప్రధాన కారణం బెట్టింగులు వేయడమే.. ఇక్కడ ఎవరు గెలుస్తారు? ఏ పార్టీ ఓడిపోతుంది? గెలిచే పార్టీ అభ్యర్థికి ఎంత మెజారిటీ వస్తుంది? అనే అంశాల మీద బెట్టింగులు జోరుగా సాగుతున్నట్టు తెలుస్తోంది. ప్రధానంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ మీద భారీగా బెట్టింగులు నడుస్తున్నట్టు తెలుస్తోంది. ఇదే క్రమంలో గులాబీ పార్టీ అభ్యర్థి సునీత విజయం సాధించే అవకాశాలు లేకపోలేదని.. ఆమె గెలుపు మీద కూడా భారీగా బెట్టింగులు నడుస్తున్నట్టు సమాచారం. అందువల్లే వారంతా కూడా జూబ్లీహిల్స్ ప్రాంతంలో కొద్దిరోజులుగా తిష్ట వేసినట్టు తెలుస్తోంది.. ఓ అంచనా ప్రకారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికలపై దాదాపు 300 నుంచి 400 కోట్ల వరకు బెట్టింగులు నడుస్తున్నట్టు తెలుస్తోంది.. కొంతమంది ప్రత్యేక ముఠాగా ఏర్పడి ఏ వ్యవహారం సాగిస్తున్నట్టు తెలుస్తోంది. ఈముఠా సభ్యులు ఎప్పటికప్పుడు సర్వే చేయించుకుని.. దాని ఆధారంగా బెట్టింగ్లు సాగిస్తున్నట్టు తెలుస్తోంది.జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో నేటితో ప్రచారం ముగుస్తుంది. మంగళవారం పోలింగ్ ప్రారంభమవుతుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం భారీగా ఏర్పాట్లు చేసింది.. నేటి సాయంత్రం నుంచి ఓట్ల లెక్కింపు పూర్తయ్యే దాకా ఇక్కడ వైన్ షాపులను బంద్ చేస్తారు. బయట వ్యక్తులను స్థానికంగా ఉండకుండా బయటికి పంపించేస్తారు.

**మాటల తూటాలు..**

ఉప ఎన్నికలను అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. సిట్టింగ్ స్థానం నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్, అధికారంలో ఉన్నాం కాబట్టి గెలిచి తీరాలని కాంగ్రెస్ పట్టుదలతో ఉన్నాయి. ఇక ఇక్కడ సత్తాచాటి తెలంగాణలో నెక్స్ బీజేపీదే అని సంకేతం ఇవ్వాలని బీజేపీ ఉవ్విళ్లూరుతున్నాయి. మూడు పార్టీల నాయకుల ప్రచారం చివరి రోజు ప్రత్యర్థులపై మాటల తూటాలతో దండయాత్ర చేస్తున్నారు. అభ్యర్థుల విజయాన్ని పార్టీ ప్రతిష్టగా మార్చుకోవాలన్న ఉద్దేశ్యంతో ప్రచారం పీక్‌కు చేరింది.

పోలింగ్‌కు సమయం దగ్గరపడుతున్న కొద్దీ అభ్యర్థులు ప్రతి ఓటరిని వ్యక్తిగతంగా చేరుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. స్వీయ అభివృద్ధి వాగ్దానాలు, స్థానిక సమస్యల పరిష్కార హామీలు, మత?జాతి ప్రాతిపదికన కాకుండా అభివృద్ధి రహదారిగా తామే నిలుస్తామన్న ప్రచారం తారస్థాయికి చేరింది. ప్రచార సమయం ముగిసిన వెంటనే హైదరాబాద్ పోలీసు బలగాలు ఎలక్షన్ కోడ్ అమలులోకి దిగి కఠిన పర్యవేక్షణ మొదలుపెట్టనున్నాయి. పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఆదేశాల ప్రకారం ఆదివారం సాయంత్రం ఆరు గంటల నుంచి నవంబర్ 11న సాయంత్రం ఆరు గంటల వరకు వైన్స్ షాపులు, బార్లు మూసివేస్తారు.ప్రచారం ముగిసిన వెంటనే ప్రలోభాలకు తెరతీయనున్నారు. ప్రచారంలో చివరి రోజు ర్యాలీలు, పాదయాత్రలు చేశారు. రాత్రి నుంచే డబ్బుల పంపిణీకి సిద్ధమవుతున్నారు. దీనిని అడ్డుకునేందుకు పోలీసులూ వ్యూహం రూపొందిస్తున్నారు.

# వ్యాపారులపై దౌర్జన్యం.!
# కూకట్ పల్లి జీహెచ్ఎంసీ మౌనదీక్ష.?

**ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ లో కూరగాయల వ్యాపారులపై దౌర్జన్యం.!**

**చేతులెత్తేసిన చట్టం..కూకట్ పల్లి జిహెచ్ఎంసి మున్సిపల్ లో అంత గందరగోళం.!**

**దర్జాగా రోడ్లు ఆక్రమిస్తూ..పాన్ షాప్ షెడ్లు ఏర్పాట్లు..**

**బోయిన్ పల్లి బాధిత వ్యాపారులు ఆగ్రహం..కూకట్‌పల్లి 24 సర్కిల్ అధికారులపై మండిపాటు.!**









**బోయిన్‌పల్లి,నవంబర్10(సూర్యరేఖ)** కూకట్‌పల్లి జీహెచ్ఎంసీ పరిధిలో అధికారుల నిర్లక్ష్యంపై వ్యాపారులు మండిపడుతున్నారు.కూరగాయల వ్యాపారులపై జరుగుతున్న దౌర్జన్యాలు,అన్యాయాలు రోజురోజుకీ పెరుగుతున్నా,అధికారులు మాత్రం మౌనంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో చట్టం కళ్లముందే దౌర్జన్యాలు చోటుచేసుకుంటున్నాయి. కూరగాయల వ్యాపారులపై ఓ వ్యక్తి దాడులు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడు.ప్రజల అరిచే స్వరానికి కూడా అధికారులు చెవులు మూసుకుంటున్నారు.వారానికి ఒకరోజు మాత్రమే సాయంత్రం 2 నుంచి 3 గంటలపాటు కూరగాయలు అమ్ముకుని జీవనం సాగించే చిన్న వ్యాపారులు,ఇప్పుడు వ్యాపారం చేయాలంటేనే భయంతో వనికి పోతున్నారు.రోడ్డు పక్కన నిలబడి కూరగాయలు అమ్ముకుంటే చాలు,కొంతమంది వ్యక్తులు వచ్చి డబ్బులు వసూలు చేస్తూ,అమ్మకానికి అడ్డంకులు కల్పిస్తున్నారని,బాధిత వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇక మరోవైపు అదే రోడ్లలో కొంతమంది షాప్,హోటల్ యజమానులు తమ సంపద పెంచుకోవడం కోసం,దర్జాగా రోడ్డు ఆక్రమించి సిమెంట్ బెడ్లు వేసి జిహెచ్ఎంసి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ పాన్ షాప్లు అంటూ షెడ్లు ఏర్పాటు చేసుకున్నారు.రోడ్డు ఆక్రమించడమే కాకుండా వారానికి ఒక్కరోజు కూరగాయలు అమ్ముకొని వెళ్లే చిన్న వ్యాపారులను తరిమేస్తున్నారు.మరి రోడ్డు వాళ్ల జాగీరా.!ఇదెక్కడి న్యాయం.!ప్రజల సంపదతో ప్రభుత్వం నిర్మించిన రోడ్డులో వరానికి ఒక్కరోజు రెండు గంటలు వ్యాపారం చేసుకుంటే తరిమేస్తున్నారంటూ కూరగాయల వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జీహెచ్ఎంసీ పర్యవేక్షణ సిబ్బందిని అడిగితే,పై అధికారుల అనుమతి లేకుండా తాము ఏమి చేయలేమని చేతులు ఎత్తేస్తున్నారట..! మరి ప్రజల కష్టాలు కళ్లముందే ఉన్నా,అధికారులు ఏసీ గదుల్లో నిద్రపోతున్నారా.!ఇది నిర్లక్ష్యం కాదు అధికార దుర్వినియోగం! అని బాధిత వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల సమస్యలు రోజురోజుకీ పెరిగిపోతున్నా అధికారుల నిర్లక్ష్యం మరింత గందరగోళానికి దారి తీస్తోంది. కూకట్‌పల్లి జోన్ కమిషనర్,డిప్యూటీ కమిషనర్ తక్షణమే స్పందించి,ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో అక్రమ షెడ్లను తొలగించి, ప్రజలకు న్యాయం చేయాలని వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు. చట్టం మౌనంగా ఉంటే,దౌర్జన్యం మాటలాడుతుంది.! ఇదే ఇప్పుడు ఓల్డ్ బోయిన్‌పల్లి వ్యాపారుల ఆవేదన: మరిన్ని కథనాలు మీ(సూర్యరేఖ దినపత్రికలో..)

# శంషాబాద్ విమానాశ్రయంలో హైఅలర్ట్







**శంషాబాద్,నవంబర్10(సూర్యరేఖ)**ఢిల్లీలో పేలుడు జరిగిన నేపథ్యంలో భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి. ఇందులో భాగంగా శంషాబాద్ విమానాశ్రయంలో అనువణువు తనిఖీ చేస్తున్నారు. ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతా దళాలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాయి. ఎయిర్ పోర్ట్ కు వస్తున్న ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమతిస్తున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో బాంబు స్క్వాడ్, జాగిలాలతో తనిఖీలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా బ్రిటిష్ ఎయిర్ లైన్ కు సోమవారం ఉదయం బాంబు బెదిరింపు ఈమెయిల్ రావడంతో విమానాశ్రయంలో అధికారులు అప్రమత్తమై విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి ఫేక్ కాల్ గా గుర్తించిన విషయం తెలిసిందే.అదేవిధంగా ఎయిర్పోర్ట్ పోలీసులు అప్రమత్తమై శంషాబాద్ లోనూ వాహనాల తనిఖీలు చేశారు.శంషాబాద్ డిసిపి రాజేష్ ఆదేశాల మేరకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.ఏమైనా అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు. పుకార్లను నమ్మవద్దని తెలిపారు.

## 875 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం దిశగా సాగుతున్నాం



ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో 875 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించే దిశగా సాగుతున్నామని కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) సనోజ్ కుమార్ ఝా తెలిపారు. గత 2 నెలల్లో కోల్ ఇండియా ఉత్పత్తి లక్ష్యాన్ని చేరని నేపథ్యంలో.. హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ 59వ వ్యవస్థాపక దినోత్సవంలో సనోజ్ ఇలా పేర్కొనడం గమనార్హం. వర్షాల వల్లే గత 2 నెలల్లో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరలేదని వివరించారు. విద్యుదుత్పత్తి యూనిట్ల నుంచి బొగ్గుకు గిరాకీ తగ్గిందన్నారు. పరిశ్రమల అవసరాలకు సరిపడా బొగ్గు సరఫరా చేయగలమని స్పష్టం చేశారు. ఏడాది చివరకు బొగ్గు నిల్వలు చూస్తే, గతేడాది కంటే అధికంగా ఉంటాయని పేర్కొన్నారు.

## ఒలెక్ట్రాకు రూ.49.5 కోట్ల లాభాలు




ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కంపెనీ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ (ఓజీఎల్) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 4.2 శాతం వృద్ధితో రూ.49.5 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.47.6 కోట్ల లాభాలు నమోదు చేసింది. 2025-26 క్యూ2 ఫలితాలకు ఆ కంపెనీ బోర్డు శనివారం ఆమోదం తెలిపింది. ఈ త్రైమాసికంలో ఒలెక్ట్రా రెవెన్యూ 25.4 శాతం పెరిగి రూ.657 కోట్లకు చేరింది. 2024-25 ఇదే త్రైమాసికంలో రూ.524 కోట్ల రెవెన్యూ ఆర్జించింది. అయితే మార్జిన్లు మాత్రం 15.5 శాతం నుంచి 13.6 శాతానికి తగ్గాయి. గడిచిన క్యూ2లో 375 వాహనాలను డెలివరీ చేసి నూతన మైలు రాయిని సాధించినట్లు ఒలెక్ట్రా తెలిపింది. ఇప్పటివరకు 3254 వాహనాలు డెలివరీ చేయటంతో పాటు 9818 వాహనాల ఆర్డర్ బుక్‌తో భవిష్యత్ అభివృద్ధికి బలమైన పునాది వేసుకుంది. 'ఒక త్రైమాసికంలో అత్య ధికంగా 375 ఎలక్ట్రిక్ వాహనాలు, అందులో 25 ఎలక్ట్రిక్ టిప్పర్లు విజయవంతంగా డెలివరీ చేయడం మాకు గర్వ కారణం. ఆపరేషనల్ సామర్థ్యంపై ఫోకస్ పెట్టడం ద్వారా ఆదాయంలో, లాభంలో గణనీయమైన వృద్ధి సాధించాము. భారతదేశంలో తొలిసారిగా బ్లేడ్ బ్యాటరీ ప్యాక్ సర్టిఫికేషన్ సాధించినందుకు సంతోషిస్తున్నాము." అని ఒలెక్ట్రా మేనేజింగ్ డైరెక్టర్ మహేశ్ బాబు పేర్కొన్నారు.

# సాయిబాబు కుటుంబాన్ని ఆదుకుంటా.. సొంత ఖర్చుతో ముగ్గురు పిల్లలను చదివిస్తా




**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,నవంబర్10(సూర్యరేఖ)** ఉప్పల్ లోని ఇందిరానగర్ కు చెందిన వెల్దండ సాయి బాబు మూడు రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందారు.సాయిబాబుకు భార్య,ముగ్గురు పిల్లలు ఉన్నారు.విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పర మేశ్వర్ రెడ్డి సోమవారం సాయి బాబు కుటుంబాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. చిన్న వయసులోనే సాయిబాబు మృతి చెందడం చాలా బాధాకరంగా ఉందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి అన్నారు. సాయిబాబు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందచేశారు.ముగ్గురు పిల్లలను తన సొంత ఖర్చులతో చదివిస్తానన్నారు.ఈ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాకారం లక్ష్మణ్, లింగంపల్లి రామకృష్ణ,తోకట రాజు మద్దూరి కుమార్, గంజాయి ప్రకాష్ ఎల్దండా రాజు,దప్పు నందు, ఒక్కస్ నరేందర్ అలుగుల అనీల్ కుమార్ మండల నాగరాజు జాజర్ల సాయికుమార్,తోకట రాము కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# న్యూవిజయపురి కాలనీలో రూ.కోటి 80 లక్షలతో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు




**పనులను పరిశీలించిన కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్, నవంబర్10(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ ను సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఉప్పల్ డివిజన్ న్యూవిజయపురి కాలనీలో రూ.కోటి 83 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. న్యూవిజయపురికాలనీలో తొందరలోనే కొత్త మంచినీటి పైపు లైన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. డివిజన్ లోని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మాణాలను చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి చెప్పారు. ఉప్పల్ డివిజన్ ను సమస్యలు లేని డివిజన్ గా, ఆదర్శంగా తీర్చి దిద్దుతున్నట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ. రాజ్ కుమార్,కాలనీ అధ్యక్షులు వెంకటేశ్,తెల్కల మోహన్ రెడ్డి,నాగి రెడ్డి,పబ్బు నర్సింహ,సల్ల ప్రభాకర్ రెడ్డి,వర్కాల మదన్ గౌడ్ పాపయ్య శంకరయ్య,పూస సతీష్ భాస్కర్ దానయ్య నర్సింహ కురుమ వెంకటేశ్వరరావు పద్మ సుమిత్ర సావిత్రి అండాలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకవి అందెశ్రీకి నివాళులు అర్పించిన ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ



**ఉప్పల్,నవంబర్10(సూర్యరేఖ)** గుండెపోటుతో మరణించిన ప్రజాకవి అందెశ్రీ చనిపోయారని తెలుసుకొని ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రామంతాపూర్ రాజేంద్రనగర్ లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...చదువు లేనటువంటి అందెశ్రీ గొర్రెల కాపరిగా తాపీ మేస్త్రిగా జీవనం కొనసాగించారు. ఆయన అనేక రకాలుగా అధ్యయనం చేస్తూ ప్రజాకవిగా మన్ననలు పొందారు.ఆయన రాసిన పాటలు ప్రజలను చైతన్యవంతం చేయడమే కాకుండా ఇంక 1000 సంవత్సరములైన మర్చిపోయినటువంటి సాహితీవేత్త అని అన్నారు. అతనిని గుర్తించి రాష్ట్రప్రభుత్వం దాశరథి అవార్డు, సుద్దాల హనుమంతు జానకమ్మ అవార్డు,ఆయన రాసినటువంటి గీతం జయ జయహే తెలంగాణ జననీ కేతనం పాటను తెలంగాణ జాతీయగీతంగా గుర్తించారు.ఆయన రాసినటువంటి పాటలో మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు పాట ప్రజాధరణకు నోచుకోని సమాజంలో ఎప్పుడూ మనకు గుర్తొస్తుండే లాగా ఆయన జీవితం కొనసాగిందని,ఆయన మరణం ప్రజలకు ప్రజా కవులకు సాహితీవేత్తలకు గాయకులకు తీరని లోటని నాయకులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఎర్రం శ్రీనివాసులు కార్యదర్శి విజయ్ కుమార్ కిరణ్ ఈ.రాజ్ కృష్ణ, కుమారస్వామి ఒంపు లక్ష్మయ్య నామాల శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

## రామ్ రెడ్డి చికెన్ షాప్ ప్రారంభించిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,నవంబర్10(సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ లోని వెంకట్ రెడ్డినగర్ కాలనీలో రమేష్ నూతనంగా ఏర్పాటు చేసిన రామ్ రెడ్డి చికెన్ సెంటర్ ను సోమవారం ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ పటేల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి పథకాలపై మొగ్గు చూపాలని సూచించారు. నిర్వాహకులు రమేష్ కు ఈ సందర్భంగా అరుణ్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేసి వ్యాపార అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ ఇంద్రమ్మ కమ్మిటి మెంబర్ సురేష్ ,అశోక్ సింగ్,రమేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## నిజాంపేటలో చలి పంజా..




**నిజాంపేట,వంబర్10(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా గత రెండు రోజులకు నుండి చలి తీవ్రత పెరిగిపోవడంతో ప్రజలు చలికి వణికి పోతున్నారు.ఈ చలి తీవ్రత నుండి కాపాడుకునేందుకు మరికొందరు మంటలు కాస్తున్నారు.ఈసారి వర్షాలు సమృద్ధిగా కురవడంతో చలి తీవ్రత బాగా ఉంటుందన్నారు. ఈ చలికి చిన్న పిల్లలు వృద్దులు జాగ్రత్తగా ఉండాలని బయటకు వెళ్లే సమయంలో తప్పకుండా స్వెటర్ లు ధరించాలని తప్పకుండా ఆరోగ్యరీత్యజాగ్రత్తలు చేపట్టాలని వైద్యులు సూచిస్తున్నారు.

## పకృతి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

**ఎస్ఐ రాజేష్**




**నిజాంపేట,నవంబర్10(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని వైశ్య భవన్‌లో రేపు జరగే ప్రకృతి వైద్య శిబిరానికి హాజరుకావాలని ఎస్ఐ రాజేష్‌ను ఆహ్వానించారు.ఆయన మాట్లాడుతూ.. రామాయంపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వందకు పైగా ఆరోగ్య సమస్యలు ఉన్నటువంటి వారికి ప్రకృతి వైద్య శిబిరం ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామం అన్నారు.ఈ చక్కటి అవకాశాన్ని నిజాంపేట మండల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట లయన్స్ క్లబ్ కోశాధికారి జీడి తిరుపతిగౌడ్,కార్యదర్శి జిపి స్వామి,ఆరోగ్యమే మహాభాగ్యం టీంసభ్యులు వినయ్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,యాదగౌడ్,బట్ట మహేష్ నాగరాజు,వినయ్,లు ఉన్నారు.

## వరిధాన్యం తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలి..

**జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్**



**నిజాంపేట,నవంబర్10(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ సేంద్రీయ పద్ధతిలో పండిస్తున్న వరి పంటను సందర్శించారు.సేంద్రీయ వరి పంటను పండిస్తున్న రైతులను అభినందించారు.మండల స్థాయిలో వాట్సప్ యాప్ గ్రూప్ ను తయారు చేసి సూచనలు సలహాలు ఇస్తూ మరి కొంత మంది రైతులను ఈ పద్ధతి లో వరి పండించే విధంగా ప్రోత్సహించాలన్నారు.అనంతరం వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నాణ్యతా ప్రమాణాలను పాటించి మంచి ధరను పొందాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,జిల్లా సాంకేతిక అధికారియాదగిరి,పాక్స్ కల్వకుంట సీఈవో భూపాల్ రెడ్డి,ఆపరేటర్ రమేష్,రైతులు రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, రామచంద్ర రెడ్డి,మాధవరెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు తూనికలు కాటా ఏస్తే కఠిన చర్యలు..

**తాహసిల్దార్ పులి సాంబశివుడు**



**ఖమ్మం జిల్లా/కల్లూరు,నవంబర్10 (సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పుల్లయ్య బంజరు మెప్మా ధాన్యం కొనుగోలు సెంటర్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు జరపాలని మెప్మా సెంటర్లను కల్లూరు తాహసిల్దార్ పులి సాంబశివుడు పరిశీలించారు.సెంటర్లో బ్యాగుల కొరత గురించి ఆరా తీశారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని మాచర్ల శాతాన్ని పరిశీలించి కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రంలోని యంత్రాలను ఉపయోగించుకోవాలని కమిటీ వారికి తెలియజేయడం జరిగింది.ధాన్యం రవాణా చేయుటకు లారీలు మిల్లర్స్,లు ఇబ్బందులు ఉంటే వెంటనే తెలియజేయాలని కాంటాలలో తప్పుడు తూనికలు ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని దళారులు కొనుగోలు సెంటర్,కు వస్తే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని కల్లూరు తాహసిల్దార్ పులి సాంబశివుడు హెచ్చరించారు.

# మల్కా చెరువు మత్తడికి మరమ్మత్తులు చేపట్టండి

**భారీ వరద తాకిడికి పూర్తిగా దెబ్బతిన్న మత్తడి..**

**నిజాంపేట,నవంబర్10(సూర్యరేఖ)**మండల కేంద్రంలోని మల్కాచెరువు మత్తడి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా దెబ్బతింది. ఈసారి కురిసిన భారీ వర్షాలకు వచ్చిన బారీ వరద తాకిడికి మత్తడి రాళ్లు కొట్టుకుపోయాయి. వందల సంవత్సరాల క్రితం నిర్మించినటువంటి మల్కా చెరువు మత్తడి కి ఏనాడు మరమ్మత్తులు చేపట్టలేదు. ఈ భారీ వర్షాలు 30 సంవత్సరాల క్రితం కురుసాయని మళ్లీ ఈసారి భారీగా కురవడంతో చెరువు కింద ఉన్నటువంటి వరి పంట పొలాలు కొట్టుకుపోయి బారిగా నష్టం వాటిల్లింది. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి ఈ భారీ వర్షాలకు దెబ్బతిన్నటువంటి మల్కా చెరువు మత్తడికి మరమ్మత్తులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**-భారీ వర్షాలకు దెబ్బతిన్న మల్క చెరువు**



**మత్తెడ మరమ్మతులు చేపట్టాలి..**

**-నిజాంపేట రైతు జీడి.రాములు**

ఈ వర్షాకాలం కురిసిన భారీ వర్షాలకు మల్కా చెరువు మత్తడి పూర్తిగా దెబ్బ తినడం జరిగింది. గత 30సంవత్సరాల తర్వాత కురిసిన భారీ వర్షాలు ఈ సంవత్సరమే కురిసాయి. ఈ భారీ వర్షాలకు మండలంలో చాలా వరకు నష్టం వాటిల్లింది. అలాగే వర్షాలకు దెబ్బతిన్నటువంటి మల్కా చెరువు మత్తడికి మరమ్మత్తులు చేపట్టి



రైతులకు అందుబాటులోకి తీసుకురావాలి.

## నారాయణఖేడ్ పట్టణ కేంద్రంలో మహిళలకు మగ్గం వర్క్ లో నెలరోజుల పాటు ఉచిత శిక్షణ..



**సంగారెడ్డి జిల్లా/నారాయణఖేడ్,నవంబర్ 10 (సూర్యరేఖ)** స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో నారాయణఖేడ్ లో నెలరోజుల పాటు గ్రామీణ మహిళలకు మగ్గం వర్క్ లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ ఎం.రాజేష్ కుమార్ తెలిపారు. శిక్షణకు వచ్చే మహిళలకు (18 సం నిండి, 45 సంలోపు) మద్యాహ్నం భోజనం కూడా ఉంటుందని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కేంద్ర ప్రభుత్వం నుండి సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుంది. ఉచిత మగ్గం వర్క్ టూల్ కిట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

**కావలసిన ధ్రువపత్రాలు..**

రేషన్ కార్డ్ జిరాక్స్,ఆధార్ కార్డ్ జిరాక్స్,పదవ తరగతి మెమో జిరాక్స్ నాలుగు పాసుపోర్టు సైజు ఫోటోలు,బ్యాంక్ అకౌంట్ వివరాలు,కుల ధ్రువీ కరణ పత్రం,ఆదాయం సర్టిఫికెట్,(ఓల్డ్ /న్యూ), దరఖాస్తు చివరి తేదీ ఈనెల 11వ తేదీ మంగళవారం అందజేయాలని తెలిపారు. పూర్తి వివరాలకు 7981247710,9490103390 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## ఘనంగా ప్రారంభమైన అథ్లెటిక్స్ పోటీలు..

**-నారాయణపేట జిల్లా స్థాయి(ఎస్జిఎఫ్) పాఠశాలల (క్రీడా సమాఖ్య)**





**నారాయణపేట జిల్లాప్రతినిధి,నవంబర్10 (సూర్యరేఖ)** జిల్లా స్థాయి అథ్లెటిక్ 14,17 సంవత్సరాల బాల, బాలికల ఎంపికలు సోమవారం నారాయణపేట జిల్లా మక్తల్ మినీస్టేడియంలో జిల్లా యువజన క్రీడా అధికారి శెట్టి వెంకటేష్ ప్రారంభించడం జరిగింది. అయన క్రీడాకారులను ఉందేశించి మాట్లాడుతూ...క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి ఉపయోగం అని తెలిపారు. ఉన్నత చదువులు ఉద్యోగాలలో క్రీడల ద్వారా రిజర్వే షన్ ఉంటుందని తెలిపారు. ప్రతి విద్యార్థి గర్వపడేలా క్రీడలలో రాణించాలని సూచించారు. ఈ సూచించారు. పోటీలకు జిల్లా నలుమూలల నుంచి 200 మంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొనడం జరిగింది. విజేతలుగా నిలిచిన వారిని ఈ నెల12వ తారీకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో పాల్గొనడం జరుగుతుందని నిర్వాకులు రాకేష్ శర్మ ఫిజికల్ డైరెక్టర్ తెలపడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు ఎస్జీఎఫ్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి బహుమతి ప్రధానంచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమాని కి జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి డివైస్ ఓ.వెంకటేష్ శెట్టి,బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య గణేష్ లక్ష్మీనారాయణ,కోళ్ల వెంకటేష్,కట్ట సురేష్ రమణ నరసింహ, శాలం,శేఖర్ పీడీలు విష్ణువర్ధన్ రెడ్డి,రాజేశ్వరి పరంజ్యోతి విద్యాసాగర్ ఈశ్వర్,అనంత సేన, భీమ్ రెడ్డి విజేత అథ్లెటిక్ కోచ్,లు తదితరులు పాల్గొనడం జరిగింది.

## భవానీకాలనీ శ్రీఉమారామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బి.ఆంజనేయులు అనారోగ్యంతో మృతి

**రాజేంద్రనగర్,నవంబర్10(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్,భవానికాలనీ శ్రీఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అగ్రికల్చరల్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ గా పనిచేస్తున్న బి.ఆంజనేయులు(56) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. రెండు నెలల క్రితం ఆంజనేయులుకు గుండె పోటు రాగా ఆసుపత్రిలో చేర్పించారు. అప్పటి నుంచి ఆయన ఆసుపత్రిలోనే ఉన్నారు. ఆ తరువాత రీహ్యాబిలేటేషన్ సెంటర్ కు మార్చారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఆంజనేయులు తుదిశ్వాస విడిచారు. ఆయనకు బార్య కామాక్షి ఇద్దరు కుమార్తె లు ఉన్నారు. ఆంజనేయులు శ్రీఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. ఆంజనేయులు మరణవార్త గురించి తెలుసుకున్న భవానీకాలనీ ప్రజలు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉద్యోగులు ఆయనతో కలసి చదువుకున్న మిత్రులు సంతాపం



ప్రకటించారు. ఆంజనేయులు కుటుంబ సభ్యులకు భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకున్నారు. అందరితో చనువుగా ఉండే ఆంజనేయులు మరణించారంటే ఊహించ లేకపోతున్నామన్నారు. ఆంజనేయులు అంత్య క్రియలు మంగళవారం ప్రేమావతిపేట శ్మశాన వాటికలో జరుగుతాయని బంధువులు తెలిపారు.

## ఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో ఘనంగా ఉర్దూ దినోత్సవం..



**సంగారెడ్డి జిల్లా/నారాయణఖేడ్,నవంబర్10 (సూర్యరేఖ)** పట్టణంలోని మైనారిటీ బాలుర ఉన్నత పాఠశాలలో అల్లామా ఇక్బాల్ జన్మదిన సందర్భంగా అంతర్జాతీయ ఉర్దూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రాములు మాట్లాడు తూ... అల్లామా ఇక్బాల్ సేవలను స్మరించుకుంటూ పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు,పాఠశాల కో-ఆర్డినేటర్ జాకీర్, ఉపాధ్యా యులు కలిసి ఉర్దూ ఉపాధ్యాయులు ఐనా మరూఫ్ అలీ,అక్బర్,ఇస్రత్ సిద్దిఖా,లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## అందెశ్రీ అకాల మరణం కడెంగారి శేఖర్ రెడ్డి సంతాపం

**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్10 (సూర్యరేఖ)**తెలంగాణకు చెందిన ప్రముఖకవి రచయిత, తెలంగాణ ఉద్యమంలో జయజయహేతెలంగాణ ఉద్యమ గీత రచయిత తెలంగాణ కీలక పాత్ర పోషించిన అందెశ్రీ మృతి తీరని లోటు అని తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నాయకులు భారత రాష్ట్ర సమితి కార్వాన్ నియోజకవర్గం హడహక్ కమిటీ సభ్యులు,పార్టీ సీనియర్ నాయకులు కడెంగారి శేఖర్ రెడ్డి తన ప్రఘాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన అందెశ్రీ ఇటీవల ప్రభుత్వం నుంచి రూ.కోటి పురస్కారం అందుకున్నారని అందెశ్రీ అసలు పేరు అందె ఎల్లయ్య అని కాకతీయ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ ను పొందారని తెలిపారు. అశువు కవిత్వం చెప్పడంలో అందెశ్రీ దిట్ట. 2006లో గంగ సినిమాకు అందెశ్రీకి నంది పురస్కారం 2014లో అకాడమిఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరే ట్,ను అందెశ్రీ పొందారు. 2015లో దాశరథి సాహితీ పురస్కారం రావూరి భరద్వాజ సాహితీ పురస్కారాన్ని,2022లో అందెశ్రీకి జానకమ్మ జాతీయ పురస్కారం లభించింది. 2024లో దాశరథీ కృష్ణమాచార్య సాహితీ పురస్కారం,లోక్ నాయక్ పురస్కారం తదితర పురస్కారాలు అందుకున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన



కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో కవిగా తన పాటలతో,సాహిత్యంతో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటని అన్నారు. అందెశ్రీ మరణంతో శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. దివంగత అందెశ్రీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కడెంగారి శేఖర్ రెడ్డి ప్రార్థించారు.

## డా.అందెశ్రీ మరణం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ సంతాపం..



**కొల్చారం,నవంబర్10(సూర్యరేఖ)** అందెశ్రీ అకాల మరణం పట్ల మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రముఖకవి,జయ జయహే తెలంగాణ,ఉద్యమ గీత రచయిత డా.అందెశ్రీ మరణంపట్ల తాజా మాజీ సర్పంచ్ బుడ్డ భాగ్యరాజ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ తన సంతాపాన్ని ప్రకటించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో కవిగా తన పాటలతో,సాహిత్యంతో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటని బుడ్డ భాగ్యరాజ్ అన్నారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని బుడ్డ భాగ్యరాజ్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అందెశ్రీ మరణంతో శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్. తాజామాజీ సర్పంచ్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# పాఠశాలల్లో అక్షయపాత్ర వద్దు..
# వంటశాలల్లే ముద్దు..

**ఏఐటియూసి నారాయణపేట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వెంకటేష్**



**ధన్వాడ,నవంబర్10(సూర్యరేఖ)** ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న అక్షయపాత్రను వెంటనే రద్దు చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వెంకటేష్ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా నారాయణపేట జిల్లాలోని ఊట్కూరు నర్వ, నారాయణపేట దామరగిద్ద మద్దూర్ మరికల్ తదితర మండలలలో మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో నల్లబ్యార్జీలతో నిరసన కార్యక్రమాలు నిర్వహించి అనంతరం మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీనవర్గాల పేద విద్యార్థులకు పౌష్టిక ఆహారంతో పాటు మంచి భోజనాన్ని అందిస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం నుండి ఎన్నో ఆలోచనలతో గతంలో ఇచ్చిన హామీలను మేరకు కార్మికుల వేతనాలు పెంచాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న అక్షయపాత్ర పథకాన్ని తొలగించాలన్నారు. ఈనెల11న నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా ఈనెల 24న రాష్ట్ర కమిషనర్ ఆఫీసర్ ముందు మధ్యాహ్న భోజన కార్మికులతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం వాళ్ళు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆయా మండల కేంద్రాల్లో ఉన్న విద్యాశాఖ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు రేఖమ్మ సునీతమ్మ,ఎల్లమ్మ,అనురాధ అంజమ్మ సాహిదా బేగం,నూర్జాన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## వెలుగుగు ట్ట శ్రీమల్లికార్జునస్వామి దేవాలయంలో కన్నుల పండుగ శ్రీశివపార్వతుల కళ్యాణ మహెూత్సవం





**ఉప్పల్,నవంబర్10(సూర్యరేఖ)** ఉప్పల్ క్రికెట్ స్టేడియం ప్రక్కనగల వెలుగుగుట్ట శ్రీమల్లిఖార్జున స్వామి దేవాలయంలో కార్తీక మాస 3వ సోమవారం సందర్భంగా ఉదయం.4-30 గం.ల.నుండి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, వాయులింగం వద్ద సామూహిక రుద్రాభిషేకాలు ఘనంగా నిర్వహించినట్లు ఆలయ నిర్వహణ అధికారి పెద్దిగారి శ్రీకాంత్ తెలిపారు.ఉదయం 10 గంటలకు శ్రీశివపార్వతుల కళ్యాణం,భక్తుల కులాల మధ్యన కన్నుల పండుగ నిర్వహించారు.కళ్యాణ మహెూత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహెూత్సవాన్ని తిలకించారు.అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.సాయంత్రం 6-00 గంటలకు ఆకాశ దీపారాధన 6.30లకు అన్నాభిషేకము నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో పెద్దిగారి శ్రీకాంత్ తెలిపారు.

## సెమీ క్రిస్మస్ సంబరాలు విజయవంతం చేయండి

**ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ పి.ఏనోష్ కుమార్**




**ఖమ్మం జిల్లా/కల్లూరు,నవంబర్10(సూర్యరేఖ)** ఎమున్సిపాలిటీ కేంద్రంలోని లక్కినేని వారి గ్రౌండ్స్ నందు నిర్వహించనున్న సెమీ ఐక్య క్రిస్మస్ వేడుకలు విజయవంతం చేయాలని ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ పి.ఏనోష్ కుమార్ క్రైస్తవులకు, క్రైస్తవేతరులకు పిలుపునిచ్చారు. సోమవారం ఏఐసీసీ మండల అధ్యక్షులు రెవరెండ్ టీ.ఎబినేజర్ అధ్యక్షతన టీజీఎం వర్షిప్ సెంటర్ నందు ఏర్పాటుచేసిన సెమీ ఐక్య క్రిస్మస్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించాలంటే క్రైస్తవులు ఐక్యంగా ఉండాలని సూచించారు. మానవాళిని రక్షించేందుకు జన్మించి శిలువ వేయబడిన ఏసుక్రీస్తు జన్మ రహస్యం ప్రతి ఒక్కరికి తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు. మనిషి జీవన శైలిలో కొరవడుతున్న ప్రేమ,శాంతి, సమాధానం ఆవశ్యకతను ఐక్య క్రిస్మస్ వేడుకల్లో అవగాహన కల్పిస్తారని కావున ప్రతి ఒక్కరూ ఐక్య క్రిస్మస్ వేడుకలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి శాంతి సందేశాన్ని అందించడానికి ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ అంతర్జాతీయ సువార్తికులు డాక్టర్ జాన్ వెస్లీ వాక్య సందేశం అందించనున్నారని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు రెవరెండ్ టి.నిర్మల్ కుమార్,మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజ్, నియోజకవర్గ కన్వీనర్ కెనడి రాజు,ఒనేసిము, దయాకర్,జాన్ పరంజ్యోతి,సంజీవరావు,జీవన్ కుమార్,పిడి దాస్,రాజశేఖర్, థామస్ లూకా మోజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం ఐదో వార్డులో తాగునీటి కోసం తపిస్తున్న జనం

**పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి,మండల అధికారులు**

**కొల్చారం,నవంబర్10(సూర్యరేఖ)** మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారంలో ఐదవ వార్డులోని సింగల్ ఫేస్ మోటర్ గత ఐదు సంవత్సరాల క్రితం రిపేరుకు వచ్చింది. అప్పటినుండి మనమతులు చేయకపోవడంతో గ్రామస్తులు,ఐదో వార్డు ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శికి మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.కుళాయిల ద్వారా మిషన్ భగీరథ నీరు రాక సింగల్ ఫేస్ మోటార్ పనిచేయక ఐదో వార్డ్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు కలెక్టర్కు ఫిర్యాదు చేశారు.వెంటనే సింగల్ ఫేస్ మోటర్ మరమ్మత్తులు చేయించి తాగునీటి సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్వంచ చక్రధర్ గౌడ్,రాణి, ప్రవీణ్,రాజు,తదితరులు పాల్గొన్నారు.



### గ్రామపంచాయతీ కార్యదర్శుల సభ్యత్వ నమోదు కార్యక్రమం..



**నిజాంపేట,నవంబర్10(సూర్యరేఖ)** మెదక్ జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు జంగం నగేష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నిజాంపేట మండలంలోని పంచాయతీ కార్యదర్శుల సభ్యుల సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే సంఘం టిపిఎస్‌డిఎఫ్ (టిఎన్‌జిఓ) అని,గతంలో ఉన్నటువంటి చాలా సమస్యలు పరిష్కరించడం జరిగింది. భవిష్యత్ లో కూడా పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై నిరంతరం పోరాటం చేయుటకు సంసిద్ధంగా ఉన్నామని తెలిపారు.పంచాయతీ కార్యదర్శుల పలు సమస్యల గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టియన్ జిఓ రామాయంపేట అధ్యక్షుడు ప్రభాకర్ నిజాంపేట మండల పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడు చంద్రహాస్,వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### ప్రజావాణికి 27 ఫిర్యాదులు..



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,నవంబర్10 (సూర్యరేఖ)** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లో కల్ బాడీ సంచిత్ గంగ్వర్ అధికారులకు సూచించారు.ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 27ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### భ్రమరాంభిక మల్లికార్జున స్వామి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్






**రాజేంద్రనగర్,నవంబర్10 (సూర్యరేఖ)**ఆ భ్రమరాంభిక మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.మైలార్ దేవ్ పల్లి లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీలో శ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం వద్ద గత మూడు రోజులుగా నాగదేవత అభయాంజనేయ నవగ్రహాల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాన్ని దేవాలయ కమిటీ అధ్యక్షులు అడికె మారప్ప దేవాలయ కమిటీ సభ్యులు అందరూ కలిసి ప్రతిష్టాపన హెూమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాయంత్రం రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు వివరించారు. భ్రమరాంభిక మల్లికార్జున స్వామి ఆశీస్సులతో తను విజయవంతంగా ముందుకు వెళు న్నట్లు చెప్పారు. స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.

సూర్య
మంగళవారం 11 నవంబర్ 2025

# ఘనంగా మాజీ కార్పొరేటర్ కీ.శే దేవర కరుణాకర్ జయంతి వేడుకలు







**పలు సేవా కార్యక్రమాలు**

**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్10 (సూర్యరేఖ)** భాగ్యనగర్ లోని కార్వాన్ తాళ్ళగడ్డ ప్రాంతంలో గల రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో గుడిమల్కాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ దివంగత దేవర కరుణాకర్ 61వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా వారి తనయులు నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు దేవర వంశీ చేతుల మీదుగా దివంగత దేవర కరుణాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వళన గావించి నివాళులు అర్పిస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వ హించారు.జియాగూడ కార్పొరేటర్ బొహిని దర్శన్ పాల్గొని సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సఫాయి కార్మికులకు దుప్పటిలు మిఠాయిలు,పాఠశాల విద్యార్థులకు బిస్కట్ ప్యాకెట్లు, వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. భారతీయ జనతా పార్టీ,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు భారీ ఎత్తున పాల్గొని దివంగత దేవర కరుణాకర్ చిత్రపటానికి పూలు వేసి,నివాళులు అర్పించి అయనతో గల సత్సంభందాలు, స్మృతులను మననం చేసుకున్నారు.అనంతరం మహా అన్నప్రసాద వితరణ గావించారు.

# అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు

**షీటీమ్ పోలీసులు**

**ధన్వాడ,నవంబర్10(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా పరిధిలో మహిళలు, అమ్మాయిలను ఎవరైనా వేధిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని షీటీం పోలీసులు హెచ్చరించారు. సోమవారం ధన్వాడ మండలంలోని కొండాపూర్ గ్రామం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవ్ టీజింగ్ ర్యాగింగ్ డ్రగ్స్ గంజాయి,ట్రాఫిక్ చట్టాలు,సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు,పోటీ పరీక్షల గురించి లీడర్షిప్ లక్షణాలు డయల్100 తదితర విషయాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షిటీమ్ పోలీసులు బాలరాజు కవిత చెన్నయ్య,లు మాట్లాడుతూ... విద్యార్థులు పాఠశాలకు వచ్చి పోయే సమయంలో ఎవరైనా అమ్మాయిలను,మహిళలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**–"గుడ్ టచ్"..**

తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రేమగా అలింగణం చేసుకోవడం,గురువులు విద్యార్థుల తల మీద లాలనగా చేతులు పెట్టడం,స్నేహితులు హై–ఫై ఇవ్వడం.

**"బ్యాడ్ టచ్"..**

ఇది బాలుడికి/ బాలికకు అసహజంగా,భయంగా, అపరాధ భారంగా అనిపించవచ్చు ఇది ప్రమాదకరమైనదిగా భావించాలి.ఎవరైనా ప్రైవేట్ భాగాలను అనవసరంగా తాకడం,ఒత్తిడి చేస్తూ అతుక్కోవడం లేదా ముద్దు పెట్టడం,ఒంటరిగా ఉండమని బలవంత పెట్టడం,హామీలతో లేదా బహుమతులతో ఆకర్షించడం స్పర్శకు ఒప్పించేందుకు ప్రయత్నించడం.సెల్ ఫోన్ లో అశ్లీలంగా,ఫోటోలు వీడియోలు చూపించడం పిల్లలు ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు.




**–విద్యార్థులు గుర్తించుకోవాల్సిన విషయాలు..**

నా శరీరం నా సొంతం ఎవరు అనవసరంగా తాకకూడదని గుర్తుంచుకోవాలి.ప్రైవేట్ భాగాలు నచ్చని స్పర్శపై ఐయాం నాట్ కంఫర్టబుల్ అని ధైర్యంగా చెప్పాలి.వెంటనే నమ్మదగిన పెద్దలకు తల్లిదండ్రులకు టీచర్కు పోలీస్ వారికి తెలియజేయాలి.ఒంటరిగా ఉండవద్దు ఎవరైనా గుప్తంగా మాట్లాడమంటే నిరాకరించాలి ఈ విషయాలను విద్యార్థినిలు తప్పకుండా గుర్తించుకోవాలని షిటీమ్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.జిల్లా పరిధిలో ఎవరైనా ఈవ్ టీజింగ్,ర్యాగింగ్ కు పాల్పడితే,వేధిస్తే నారాయణపేటపేట షీటీం సెల్ నంబర్ 8712670398కి లేదా డయల్ 100,112కి సమాచారం ఇవ్వాలని కోరారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.అలాగే విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు ఆటలు ఆడాలని, ఆటలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో షిటీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య,జ్యోతి కవిత,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల,చిన్నారుల భద్రత విషయంలో రాజీపడేదే లేదు

**సీపీ.సజ్జనర్**

**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్10(సూర్యరేఖ)**మహిళలు,చిన్నారుల భద్రత విషయంలో రాజీపడేదే లేదని హైదరాబాద్ సీపీ వీసీ.సజ్జనర్ స్పష్టం చేస్తూ,మహిళల భద్రత,రక్షణ అనేది సామాజిక బాధ్యత అని ఆయన గుర్తుచేశారు.ఈ సందర్భంగా హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఐసీసీసీ ఆడిటోరియంలో సోమవారం మహిళా భద్రత విభాగం పనితీరుపై సీపీ వీసీ సజ్జనర్ ఐపీఎస్ సమీక్ష సమీక్షా సమావేశం నిర్వహించారు.మహిళా పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న కేసులను ఆరా తీశారు.షీటీమ్స్ భరోసా,యాంటీ హుమన్ ట్రాఫికింగ్ జువైనల్ తదితర విభాగాల పోలీస్ అధికారులతో మాట్లాడి. వారి పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళా భద్రత విషయంలో వ్యవహారించాల్సిన తీరుపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు బాధతో పోలీస్ స్టేషన్లకు వస్తారని వారితో మానవత దృక్పథం వ్యవహారించాలని సూచించారు.అన్యాయం జరిగిందని వచ్చే బాధిత మహిళకు తాము అండగా ఉన్నామనే భరోసా కల్పించాలన్నారు.



కేవలం కేసులు నమోదు చేసి వదిలేయొద్దని సమగ్రంగా దర్యాప్తు చేయాల న్నారు. పొక్సో అత్యాచార కేసుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళా భద్రతపై అవగాహన కల్పించాలని చిన్నపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్,స్వీయరక్షణ విషయాలు నేర్పాలని సూచించారు.ఆపరేషన్ స్మైల్,ముస్కాన్ అప్పుడే కాకుండా మిగతా సమయాల్లోనూ వీధి బాలలు, వెట్టిచాకిరి పరిశ్రమల్లో మగ్గుతున్న బాలకార్మికులను రక్షించాలని ఆదేశించారు. ఆడపిల్లల జోలికి వస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని నిందితులపై హిస్టరీ షీట్స్ తెరుస్తామని హెచ్చరించారు.వారికి పాస్పోర్ట్ మంజూరు కాదని ప్రభుత్వ ఉద్యోగాలు రావని స్పష్టం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు సీపీ(క్రైమ్స్) శ్రీనివాస్ డీసీపీ (మహిళా భద్రత) లావణ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేట బస్టాండ్ లో గుర్తుతెలియని వృద్ధుడు మృతి..



**రామాయంపేట,నవంబర్10 (సూర్యరేఖ)**రామాయంపేట పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో బస్టాండ్ పరిసరాల్లో డ్యూటీ నిర్వహిస్తున్న రామాయంపేట పోలీసులు ఒక వృద్ధుడు ఊపిరాడక కుప్పకూలి పడిపోవడాన్ని గమనించినట్లు తెలిపారు.ఆ వృద్ధుడిని వెంటనే రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఉదయం 10:55 గంటలకు మృతి చెందినట్లు పేర్కొన్నారు.మృతుడు వయస్సు సుమారుగా 55 నుండి 60 సంవత్సరాల మధ్య ఉంటాడని,తెల్ల చొక్కా మరియు ఆర్మీ ఆకుపచ్చ నెక్కర్ ధరించి ఉన్నాడని తెలిపారు.తలపై వెంట్రుకలు లేవని,ఎడమ చేతిపై ఎన్టీఆర్ జె.నర్సింలు అనే టాటూ కనిపించిందని పేర్కొన్నారు. మృతదేహాన్ని ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ గదిలో భద్రపరచినట్లు తెలిపారు.ఆ వృద్ధుడు అనారోగ్యంతో లేదా ఇతర కారణాలతోనో మృతి చెందినట్లు భావిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. మృతుడిని ఎవరైనా గుర్తించినట్లయితే వారు వెంటనే రామాయంపేట ఎస్సై 8712657934 లేదా సీఐ 8712657933 నంబర్లకు సమాచారం అందించాలని తెలిపారు.

## కాట్రియాలలో లీలా గ్రూప్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం..




**రామయంపేట,నవంబర్10(సూర్యరేఖ)** రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయగా గ్రామస్తులు అయనకు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఆనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో నిరుపేద ప్రజలకు డాక్టర్ మోహన్ నాయక్ బిపి షుగర్ ఇతర వ్యాధులకు సంబంధించి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులను పంపిణి చేశారు.ఈ వైద్య శిబిరంలో గ్రామ ప్రజలు సుమారుగా 500 నుండి 650 వరకు వైద్య సేవలను వినియోగించుకున్నారు.నిరుపేద ప్రజలకు గ్రామంలో చక్కటి వైద్య సేవలు అందించినందుకు డాక్టర్ మోహన్ నాయక్ కు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పశు వైద్య విశ్వవిద్యాలయంలో ప్రపంచ ఆక్వాకల్చర్ ఇండియా 2025..

**రాజేంద్రనగర్,నవంబర్10(సూర్యరేఖ)** ప్రపంచ ఆక్వాకల్చర్ సొసైటీ,దాని ఆసియన్ పసిఫిక్ చాప్టర్ ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ ఆక్వాకల్చర్ కార్యక్రమాలను నిర్వహిస్తూ పరిశ్రమ నాయకులు,ఆవిష్కర్తలు,విధాన నిర్ణేతలను ఒకే వేదికపైకి తీసుకువస్తున్నాయని పీవీ నరసింహరావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సారత్ చంద్ర అన్నారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..భారతదేశం 2025లో ప్రపంచ ఆక్వాకల్చర్ మహాసభకు ఆతిథ్యమివ్వబోతోందని,ఆక్వాకల్చర్ అవకాశాలు ఎంపికలు,ఆశావాదం అనే ముఖ్య ఉద్దేశంతో జరగనున్న ఈ మహోత్సవం ద్వారా,భారతదేశం ప్రపంచ ఆక్వాకల్చర్ రంగంలో పెరుగుతున్న శక్తిగా నిలుస్తుందన్నారు.హైదరాబాద్ ఈ అంతర్జాతీయ సదస్సుకు ఆతిథ్యమివ్వడం విశేషమని,ఎందుకంటే ఆక్వాకల్చర్ పరిశోధన,ఉత్పత్తి, పరిశ్రమలో ముందంజలో ఉన్న కేంద్రంగా ఇది ప్రసిద్ధి పొందిందన్నారు. ప్రపంచ ఆక్వాకల్చర్ ఇండియా 2025 ద్వారా దేశీయ,అంతర్జాతీయ పరిశోధకులు,విద్యా నిపుణులు ప్రభుత్వ ప్రతినిధులు పరిశ్రమ భాగస్వాములు ఒకే వేదికపైకి చేరి ఆలోచనలు పంచుకోవడం,సవాళ్లను చర్చించడం,స్థిరమైన ఆక్వాకల్చర్ అభివృద్ధికి మార్గదర్శక పరిష్కారాలను కనుగొనడం జరుగుతుందన్నారు.కార్యక్రమం ఆవిష్కరణ,సహకారం స్థిరమైన అభివృద్ధి పట్ల ఉన్న భారతదేశం సంకల్పాన్ని ప్రతిబింబిస్తుందని రైతులు,పరిశ్రమ భాగస్వాముల మధ్య పరస్పర సంబంధాలను పెంపొందించడం,తాజా సాంకేతికతలు ధోరణులు కొత్త అవకాశాలపై అవగాహన కల్పించడం దీని ప్రధాన లక్ష్యమన్నారు.నవంబర్ 10 నుంచి 13 వ తేదీ వరకు నోవోటెల్ లో ఉంటుందని అన్నారు.మూడు రోజులపాటు ప్రధాన జాతులు,గ్లోబల్ ట్రెండ్స్ భారతదేశానికి ప్రత్యేకమైన ఆక్వాకల్చర్ ఆచారాల పై చర్చలు ఆధునిక సాంకేతికతలు,ఉత్పత్తులను ప్రదర్శించే అంతర్జాతీయ ప్రదర్శన ప్రఖ్యాత నిపుణుల ప్రసంగాలు సాంకేతిక సమీక్షలు,ప్యానెల్ చర్చలు వర్క్షాప్లు,నెట్వర్కింగ్ అవకాశాల పై పలు కార్యక్రమాలు ఉంటాయన్నారు.ఈ అంతర్జాతీయ కార్యక్రమం భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి,జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డ్ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి పీవీ నరసింహరావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం తెలంగాణ మత్స్యశాఖ సొసైటీ ఆఫ్ ఆక్వాకల్చర్ ప్రొఫెషనల్స్,మరైన్ ప్రోడక్ట్స్ ఎక్స్పోర్ట్ డెవలప్మెంట్ అథారిటీ నుండి బలమైన మద్దతు లభిస్తోందన్నారు.ఈ వేదిక ప్రభుత్వం విద్యాసంస్థలు పరిశ్రమల మధ్య ఉన్న సమన్వయాన్ని ప్రతిబింబించే విశిష్టమైన ఉదాహరణగా నిలుస్తుందన్నారు.

# ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కిన కొనుగోలు కేంద్రాలు




**కమిటీ సభ్యుల ఇష్టారాజ్యం..కొనుగోలు కేంద్రాలు**
**పర్యవేక్షణ లేని అధికారులు**

**ఖమ్మంజిల్లా/కల్లూరు,నవంబర్10(సూర్యరేఖ)** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఐకెపి, డిసిఎంఎస్,పిఎసిఎస్,మెప్మా వారి ఆధ్వర్యంలో 38 కొనుగోలు కేంద్రాలు కొనసాగుతుండగా వాటిల్లో ఉండాల్సిన సౌకర్యాలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార.పురుకోస,మంచినీరు, టెంట్ కాటా పరదాలు,తేమశాతం యంత్రం తదితర సౌకర్యాలు ఉండాల్సుండగా వాటిల్లో పూర్తిస్థాయిలో సౌకర్యాలు లేనందున రైతుల అవస్థలు పడుతున్నారు.గత కొన్ని రోజుల క్రితం రైతుల సౌకర్యార్థం ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో సౌకర్యాలు లేనందున రైతులు ఇబ్బందులు పడుతున్నారు.కొన్ని సెంటర్లలో టెంటు లేదు మరికొన్ని సెంటర్లో కాటా ప్రైవేటు వారిదే వాడుతున్నట్లు సమాచారం. మరికొన్ని కేంద్రాలలో దళారులు ప్రవేశించి బేరాలు చేసుకుంటున్నారు. మరికొన్ని కేంద్రాలలో టెంట్ లేనందున ఎండకు ఇబ్బందులు పడుతున్నారు.కొన్ని కేంద్రాలలో చెట్లు నీడే వాడుకుంటున్నారు.మంచినీరు లేనందున ఎవరు మంచినీరు వారే తెచ్చుకుంటున్నారు. మరికొన్ని కేంద్రాలలో కాటాలో తేడా వచ్చింది.కొన్ని బస్తాలు 40,3 కేజీలు,మరికొన్ని బస్తాలు 42 కేజీలు మరికొన్ని బస్తాలు 41,200 గ్రాములు వ్యత్యాసాలతో హమాలీలు కాటా వేసి కాటాలలో వ్యత్యాసం చూపిస్తూ రైతులను మోసం చేస్తూ ఇబ్బందులు పెడుతున్నట్లు రైతులలో చర్చలు జరుగుతున్నట్లు సమాచారం.అధికారులు ఈ విషయమై పర్యవేక్షణ లోపంతో సౌకర్యాలలో వ్యత్యాసం కొరత దాంతోపాటు కాటాలలో హెచ్చుతగ్గులతో ఇబ్బందులు జరుగుతున్నట్లు రైతులు తెలుపుతున్నారు.మండల పరిధిలోని కేంద్రాలలో తేమశాతం అనుకూలంగా వచ్చిన క్రమ పద్ధతిలో సీరియల్ ప్రకారం కాటా వేయకుండా నచ్చిన వారికి ఇష్టం వచ్చినట్లు ఇష్టం వచ్చినవారికి ధాన్యం కాటాలు వేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నవి.ఐకెపి, పిఎసిఎస్ మెప్మా డీసీఎంఎస్ వ్యవసాయ శాఖఅధికారుల పర్యవేక్షణ లోపంతో రైతుల ఇబ్బందులు పడుతున్నట్లు తెలుపుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షణ చేసి రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

# మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు





**మెదక్ ఎమ్మెల్యే రోహిత్**

**కొల్చారం,నవంబర్10(సూర్యరేఖ)** మత్స్యకారుల ఆర్థికఅభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.సోమవారం మెదక్ మండలం కొంటూరు చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.35 వేల కోట్లు రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు,గృహ లక్ష్మి,మహాలక్ష్మి పథకాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయన్నారు. ఎంతగానో ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యంమని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమంలో భాగంగా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టినటువంటి 100 శాతం రాయితీతో చేపపిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలం కోంటూర్ పెద్ద చెరువులో 1,84,500 చేప పిల్లలు విడుదల చేసినట్టు చెప్పారు.అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడారు. జిల్లాలోని (309)మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో గల (16,820) సభ్యులకు జీవనోపాధి కలుగుట వలన వారి యొక్క జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం,జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఎం. రామకృష్ణ,అధ్యక్షులు ఎల్ల బోయిన ప్రశాంత్,డైరెక్టర్ జి.దేవేందర్ జి.అంజయ్య,సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# వృధాగా మారిన రంగంపేట వైకుంఠధామం




**చిన్నపాటి వర్షానికి నీళ్లు చేరుతున్న దృశ్యం..**
**తగిన చర్యలు తీసుకుంటాం తాహసిల్దార్ శ్రీనివాస్ చారి**

**కొల్చారం,నవంబర్10(సూర్యరేఖ)** గ్రామాలలో స్మశానవాటికలకు స్థలాలు లేక చివరి మజిలీకి పడుతున్న ఇబ్బందులను దూరం చేయాలని గత ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి గ్రామాలలో వైకుంఠధామాలు ఏర్పాటు చేసింది. మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం రంగంపేటలో రూ.10లక్షలతో వైకుంఠధామం ఏర్పాటు కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారుల నిర్ల క్ష్యం మూలంగా లక్షలు వెచ్చించిన వైకుంఠధామం వినియోగంలోకి రాక వృధాగా మారింది.గ్రామ శివారులోని అవుసులోని కుంటలో అధికారులు ప్రజాప్రతినిధులు కుమ్మక్కై వైకుంఠధామం రూ.10 లక్షల వెచ్చించి నిర్మించారు.ఈ వైకుంఠధామంలోకి కొద్దిపాటి వర్షానికి నీరు వచ్చి చేరుతుంది.దీంతో చివరి మజిలీ కోసం గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అవుసులోని కుంట శిఖంలో వైకుంఠధామం నిర్మించడం వల్ల లక్షల రూపాయలు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.లక్షల రూపాయలతో నిర్మించిన వైకుంఠధామం నిరుపయోగంగా మారిందని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని,అసలు కుంట శిఖంలో వైకుంఠ ధామం నిర్మిస్తుంటే రెవెన్యూ పంచాయతీరాజ్ అధికారులు ఏమి చేశారంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. శిఖంలో నిర్మించిన వైకుంఠధామానికి నిధులు ఎలా మంజూరు చేశారని గ్రామస్తులు అధికారులు ప్రశ్నిస్తే అధికారులు తమకు తెలియదంటూ సమాధానం ఇస్తున్నారు. రంగంపేటలో హౌస్ లోని కుంటలో వైకుంఠ




దామం నిర్మించారని తమకు ఫిర్యాదు వచ్చిందని విచారణ జరిపి సంబంధించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తాహసిల్దార్ శ్రీనివాసచారి తెలిపారు.

## రైతుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు..

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,నవంబర్10(సూర్యరేఖ)** రైతుల సౌకర్యార్థం జిల్లాలో వ్యవసాయ రంగానికి మరింత దృష్టి సారించిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మరో వినూత్న చొరవ తీసుకున్నారు. 2025-26 సంవత్స రానికి సంబంధించి ధాన్యం కొనుగోలు కార్యక్రమం పూర్తిస్థాయిలో ప్రారంభమవుతున్న నేపథ్యంలో,రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగింది.రైతులు తమ సమస్యలు కొనుగోలు కేంద్రాల సమాచారం,ధాన్యం తూకం లేదా రవాణా సంబంధిత వివరాల కోసం కంట్రోల్ రూమ్ నంబర్ 6303928682 ద్వారా సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.అదనంగా,రాష్ట్ర స్థాయిలో1967, 180042500333 నంబర్లను కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.రైతుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ముందుండే కలెక్టర్ కుమార్ దీపక్ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల రైతులు,ప్రజా ప్రతినిధులు అభినందిస్తున్నారు.రైతుల అవసరాలను అర్థం చేసుకుని,సమయానుకూల చర్యలు తీసుకుంటున్న ఆయన పరిపాలనా దృక్పథం జిల్లా వ్యవసాయాభివృద్ధికి దోహదం చేస్తోందని స్థానికులు ప్రశంసిస్తున్నారు.

## శ్రీభక్తమార్కండేయ చతుర్ధ వార్షికోత్సవంలో పాల్గొన్న పట్లోళ్ల సుధాకర్ రెడ్డి



**నారాయణఖేడ్,నవంబర్10(సూర్యరేఖ)** నారాయణఖేడ్ పరిధిలోని అకుల లింగాపూర్ గ్రామంలో భక్త మార్కండేయ చతుర్ధ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి స్వామివారి ఆశీర్వాదం తీసుకొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వారిని ఆలయ ప్రధానర్చకులు శాలువాతో సన్మానిచడం జరిగింది.వారితో పాటు విట్టల్ అన్నలదేశి అమ్మండ్లురెడ్డి,జ్ఞానేశ్వర్, అనీల్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాయికోడ్ తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ ఇష్టారాజ్యం..

**మండిపడుతున్న ప్రజలు**







**అందోల్,నవంబర్10(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ లో రైతుల అకౌంట్ లను హెూల్డ్ లో పెట్టడం పట్ల వినియోగదారులు మండిపడుతున్నారు.రైతులు పత్తి పంట అమ్ముకున్న డబ్బులు ఇవ్వకపోవటంతో పిపడపల్లి గ్రామ రైతు బక్కప్ప మేనేజర్ కు డబ్బులు ఇవ్వాలని కోరడంతో సదరు బక్కప్ప వేరే వారికి షురిటి పెట్టారని,అందుకే రైతు అకౌంట్ ను హెూల్డ్ లో వేశామని సమాధానం చెప్పడం పట్ల ఆవేదన వ్యక్తం చేశాడు.లోన్ తీసుకున్న రైతుకు నోటీసు జారీ చేయకుండా,ఫోన్ చేయకుండా లోన్ తీసుకున్న రైతు రినివల్ చేయడానికి వస్తే సర్వర్ బిజీ ఉందని చెప్పడంతో అతను జీవనోపాధి కోసం హైదరాబాద్ లో ఉంటాడని,అతనికి ఫోన్ చేయాలని బక్కప్ప కోరడంతో నీవు షూరిటీ పెట్టావు,నువ్వే తీసుకురావాలని అనడంతో రైతులు ఒక్కసారిగా రైతులు మేనేజర్ మాటలకు నివ్వెరపోయారు.ఇలాంటి అధికారులపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోకపోతే చాలా మంది రైతులు ఇప్పటికే పంట దిగుబడి రాక వర్షం పడి అప్పులు చేసిన రైతులు చాలా నష్టం జరిగే ప్రమాదం ఉందని,రైతులు వెంటనే ప్రభుత్వం స్పందించి బ్యాంకు అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసి రైతులకు ఇబ్బంది పెట్టకుండా చూడాలని,మండలంలోని రైతులు ఉన్నత అధికారులను కోరుతున్నారు.

# జిమ్నాస్టిక్స్‌లో సత్తా చాటిన వైష్ణవి





**రాజేంద్రనగర్,నవంబర్10(సూర్యరేఖ)** గౌడియం స్కూల్లో ఎనిమిదవ తరగతి చదువుతున్న హైదరాబాద్‌కు చెందిన13 ఏళ్ల ప్రతిభావంత జిమ్నాస్ట్ వైష్ణవి వ్యాస్ సబ్ జూనియర్ నేషనల్స్‌లో చత్తాచాటింది. ఇటీవల6వ తేదీ నుంచి9వరకు ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ఇటీవల జరిగిన సబ్ జూనియర్ నేషనల్స్‌లో తనదైన ముద్ర వేసింది. ఏడేళ్ల తర్వాత జిమ్నాస్టిక్స్‌లో జూనియర్ కేటగిరీ పతకాలను సాధించి ఔరా అనిపించింది. అకాడమిక్స్,జిమ్నాస్టిక్స్ రెండింటిలోనూ వైష్ణవికి తిరుగులేని మద్దతు ఇచ్చినందుకు కోచ్ అరుణారెడ్డి దిగౌడియం స్కూల్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అరుణరెడ్డి మాట్లాడుతూ...తాను పునరావాస పనితో పాటు కోచింగ్ ప్రారంభించి ఒకటిన్నర సంవత్సరాలు అయ్యిందని,వైష్ణవి వాల్టింగ్ టేబుల్‌లో మొదటి స్వర్ణం,ఫ్లోర్ ఎక్సర్‌సైజ్‌లలో కాంస్యం సాధించడం చూసి నేను చాలా గర్వపడుతున్నానని వివరించారు. తనకు ఇష్టమైనవని,స్పెషలిస్ట్ ఈవెంట్‌లని అరుణ చెప్పారు. స్వయంగా అంతర్జాతీయ జిమ్నాస్ట్ అయిన అరుణ,వైష్ణవి సామర్థ్యంపై తనకున్న నమ్మకాన్ని పంచుకుందన్నారు. ఆమెకు13 ఏళ్లు,సుదీర్ఘ ప్రయాణం ఉందని,కోచ్‌గా తాను ఆమెకు చాలా ఉజ్వల భవిష్యత్తును చూడగలనని వివరించారు. తన శిక్షణ,కోచింగ్‌లో తనకు మద్దతు ఇచ్చే గురువు,కోచ్ మనోజ్ సర్ మార్గదర్శకత్వంతో వైష్ణవిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడానికి నేను కృషి చేస్తానని వివరించారు. భవిష్యత్తులో రాష్ట్రానికి దేశానికి అనేక పతకాలు సాధించిపెడతానని ధీమా వ్యక్తం చేశారు. ఈ స్ఫూర్తిదాయకమైన విజయం వైష్ణవికి మంచి ప్రారంభాన్ని సూచిస్తుందని,తెలంగాణలో అభివృద్ధి చెందుతున్న జిమ్నాస్టిక్స్ ప్రతిభను హైలైట్ చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మైలార్ దేవ్ పల్లిలో పలు ఆలయాల ప్రతిష్టాపన కార్యక్రమాల్లో పాల్గొన్న డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్





**రాజేంద్రనగర్,నవంబర్10(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లోని వాంబేకాలనీలోని ఆలయంలో ప్రతిష్టాపన కార్యక్రమాల్లో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందని డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు. ఆలయంలో ఆంజనేయ స్వామి విగ్రహంతో పాటు శివలింగం నవగ్రహాలు ధ్వజస్థంభం వినాయకుడు కుమారస్వామి విగ్రహాలను ప్రతిష్టించారు. అదేవిధంగా లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీలో మల్లన్న స్వామి దేవాలయంలో అభయాంజనేయ స్వామి నవగ్రహాలు,నాగదేవత గజస్తంభము ప్రతిష్టించారు. దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కు దేవాలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్థానికంగా ఆలయ అభివృద్ధికి కమిటీ చేపడుతున్న చర్యలను అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు సిఎచ్ నరసింహ, బండ రాజేష్ యాదవ్ గోవర్ధన్ హనుమంత్ రెడ్డి, కృష్ణారెడ్డి వెంకట రమణ బొంబాయి రవి రిషి,జగన్నాథ రెడ్డి,మధుకర్,జి రాజు,బి. మహేష్ పూర్ణచందర్ బాలకృష్ణ రమేష్ గాలయ్య అదేవిధంగా లక్ష్మీగూడ ఉమ్మడి దేవాలయ కమిటీ సభ్యులు అడికె మారయ్య జనకంపల్లి ప్రవీణ్ కుమార్,అడికె జనార్ధన్ అడికె రాజ్ కుమార్ అడికె మహేందర్ అడికె శ్రీనివాస్ యెగ్గె శ్రీకాంత్ అడికె శ్రీశైలంలు పాల్గొన్నారు.

# మహిళల రక్షణ షీటీంల బాధ్యత




**మందమర్రి,నవంబర్10(సూర్యరేఖ)** మహిళలకు రక్షణ,వారి హక్కులు,స్వేచ్ఛ కల్పించే భద్రమైన సమాజాన్ని నిర్మించడంలో షీటీం నిరంతరం పని చేస్తుందని షీటీం సభ్యులు శ్రావణ్,జ్యోతి,దివ్య, లు స్పష్టం చేశారు. మండలంలోని అందుగుల పేట సింగరేణి మహిళా జూనియర్,డిగ్రీ కళాశాలలో సోమవారం విద్యార్థులకు షిటీమ్,డ్రగ్స్,సైబర్ క్రైమ్ లపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ... మహిళల విద్యార్థుల భద్రతకు షీటీం ప్రథమ ప్రాధాన్యత నిస్తుందన్నారు. దీనిలో భాగంగా ప్రతిరోజు బస్టాండ్,జన సామర్థ్యం గల ముఖ్య కూడళ్లలో, కాలేజీల వద్ద షీటీం నిరంతరం నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు ధైర్యంగా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్‌ల బారిన పడుతున్నారని,వాటికి జోలికి పోకుండా ఉండాలని సూచించారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని,అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమం కాలేజీ ప్రిన్సిపాల్ చందు యాదవ్,అధ్యాపకులు రాజేశం సురేష్, రాజకుమార్,గంగ లక్ష్మి, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## సామరస్యంతో కూడిన రాజీమార్గమే అత్యుత్తమం..

**ఈ నెల15న ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి..**

**సిఐ కే శశిధర్ రెడ్డి**



**మందమర్రి,నవంబర్10 (సూర్యరేఖ)** కాలాన్ని,ధనాన్ని వృధా చేసుకోవడం కంటే సామరస్యంతో కూడిన రాజీమార్గమే అత్యుత్తమని పట్టణ సీఐ కె.శశిధర్ రెడ్డి స్పష్టం చేశారు. పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఈ నెల15న జరుగనున్న ప్రత్యేక లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. లోక్ అదాలత్ తో సత్వర న్యాయం జరుగుతుందన్నారు. రాజీపడ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజా మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని,కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని,డబ్బులను వృధా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లోక్ అదాలత్ తో బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సర్కిల్ పరిధిలోని మందమర్రి,రామకృష్ణాపూర్, కాసీపేట,దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కక్షిదారులు లోక్ అదాలత్ లో పాల్గొని తమ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకొని, న్యాయం పొందాలని కోరారు.

## కానుకుర్తిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం..



**దామరాగిద్ద,నవంబర్10(సూర్యరేఖ)** దామరగిద్ద మండలంలోని పిడ్డెంపల్లి మల్రెడ్డిపల్లి కానుకుర్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించడంతో స్థానికంగా రైతులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉండనుందని మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు. సోమవారం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని తెలిపారు. రైతులు ఎవరు బయట తక్కువ ధరకు అమ్మి నష్టపోవద్దని,ప్రభుత్వమే కనీసం మద్దతు ధరకు కొని రూ.500 బోనస్ ఇస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ రాంపురం శివారెడ్డి,డిసిసి చైర్మెన్ పుట్టి ఇద్దప్ప,రైతులు నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మార్కెట్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి..



**మందమర్రి,నవంబర్10 (సూర్యరేఖ)** స్థానిక మార్కెట్ ప్రాంతంలో వ్యాపారస్తులు,ప్రజల సౌకర్యార్థం రోడ్లు,డ్రైనేజీలు ఏర్పాటు చేయ డంతో పాటు అవసరమైన చోట రోడ్డు డ్రైనేజీలకు మరమ్మతులు నిర్వహించాలని జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకుడు మాయ రమేష్ కోరారు. ఈ మేరకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు డివై ఈఈ సుమతి,లను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలో నెలకొన్న రోడ్లు,డ్రైనేజీల వ్యవస్థస్థితి గతుల పైక్లుప్తంగా వివరించి,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారిం చాలని కోరగా, సానుకూలంగా స్పందించిన మున్సిపల్ అధికారులు వెంటనే ఏఈ వినీత్‌తో మార్కెట్ ప్రాంతంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు డివైఈఈ సుమతి,ఏఈ వినీత్,లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాయ రమేష్ మాట్లాడుతూ...రోడ్డు,డ్రైనేజీలకు సంబంధించి త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేస్తామని మున్సిపల్ ఏఈ హామీ ఇచ్చారని, అదేవిధంగా పట్టణంలోని రాజా చికెన్ సెంటర్ ముందు వేసిన రోడ్డును తిరిగివేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

సూర్య


# కాంట్రాక్టర్ వీరభద్రరావు మనవడు వికాస్ రిసెప్షన్ వేడుకలు

**నూతన వధూవరులను ఆశీర్వదించిన కోల్ బెల్ట్ ప్రముఖులు..**

**మందమర్రి,నవంబర్10(సూర్యరేఖ)** సింగరేణి కాంట్రాక్టర్ దివంగత కోనేరు వీరభద్రరావు మనవడు కోనేరు వికాస్,నవ్యసాయి రిసెప్షన్ వేడుకలు ఆదివారం విజయవాడ నగరంలోని ఏ కన్వెన్షన్‌లో అట్టహాసంగా జరిగాయి. కోనేరు (వీరభద్రరావు ట్రాన్స్‌పోర్ట్) పేరుతో సింగరేణి ప్రాంతంలో ప్రసిద్ధుడైన కాంట్రాక్టర్ వీరభద్రరావు, వెంకటరమణమ్మల మనవడు,కోనేరు దుర్గప్రసాద్ రావు,శ్రీదేవి దంపతుల ద్వితీయ కుమారుడు కోనేరు వికాస్ వివాహం గన్నవరం నివాసి జాస్తి శరత్ బాబు, కవితల పెద్ద కుమార్తె నవ్యసాయితో శుక్రవారం వివాహం జరిగిన నేపథ్యంలో ఆదివారం విజయవాడలో రిసెప్షన్ వేడుకలను కుటుంబ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకలకు మాజీ రాష్ట్ర మంత్రి బోడ జనార్దన్, సింగరేణి వ్యాప్తంగా గల పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు సింగరేణి అధికారులు, ప్రభుత్వ అధికారులు కాంట్రాక్టర్ల సంఘం నాయకులు పలువురు వ్యాపారవేత్తలు మందమర్రి పట్టణ ప్రముఖులు ప్రజాప్రతినిధులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ రిసెప్షన్ వేడుకల్లో సందర్భంగా వీరభద్ర రావు కుటుంబీకులు ఆయన సతీమణి వెంకటరమణమ్మ కుమారుడు, కోడలు కోనేరు ప్రసాద్ బాబు శ్రీదేవి మనవళ్లు డాక్టర్ ఫణికుమార్ కృష్ణకాంత్,లు కుటుంబ సభ్యులతో కలిసి అతిథులను ఆత్మీయంగా ఆహ్వానించి,అతిథి సత్కారాలను అందించారు.పూలతో,దీప కాంతు వెలుగుల్లో నయనానందకరంగా రిసెప్షన్ ప్రాంగణం అతిథులను విశేషంగా ఆకర్షించింది.



**వీరభద్రరావు పై అభిమానాన్ని చాటిన కోల్ బెల్ట్ ప్రాంత ప్రజలు**

కోనేరు వీరభద్రరావు వీరభద్రరావు ట్రాన్స్ పోర్ట్ పేరుతో సింగరేణి ప్రాంతంలో సుప్రసిద్ధ కాంట్రాక్టర్. ఆయన గత సంవత్సర క్రితం మృతి చెందగా, నేడు విజయవాడలో నిర్వహించిన ఆయన మనవడు వికాస్ వివాహ వేడుకల్లో సింగరేణి ప్రాంతం నుండి అధిక సంఖ్యలో అతిథులు హాజరై, వీరభద్రరావు పై వారికున్న అభిమానాన్ని చాటారు. కోల్ బెల్ట్ ప్రాంతంలో కోల్ ట్రాన్స్ పోర్ట్ లో వీరభద్రరావు ప్రత్యేక స్థానాన్ని పొందగా, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఎంతోమంది ట్రాన్స్ పోర్ట్ రంగంలో అడుగుపెట్టి, ఆయన సలహాలు, సూచనలతో ఆ రంగంలో రాణించారు. ఆ సమయంలో వీరభద్రరావు కు సింగరేణి ప్రాంతంలోని ప్రభుత్వ, సింగరేణి అధికారులు, ప్రజాప్రతినిధులతో సన్నిహిత సంబంధాలు కలవు. విజయవాడ వాస్తవ్యుడైన వీరభద్రరావును మందమర్రి పట్టణం తోపాటు సింగరేణి ప్రాంత ప్రజలు తమ సొంత మనిషిలా భావిస్తారు. తన ట్రాన్స్ పోర్ట్ తోపాటు వివిధ వ్యాపారాల్లో ఈ ప్రాంతంలోని అనేక మంది యువకులకు ఆయన ఉద్యోగ అవకాశాలు కల్పించి, చేరదీశారు. అదేవిధంగా ఎంతోమందికి సహాయార్థులకు సహాయం అందించారు. గత సంవత్సరం ఆయన మరణ వార్త సింగరేణి వ్యాప్తంగా ప్రజలను శోక సముద్రంలో ముంచగా, అనే దశదిన కర్మ, వర్ధంతి కార్యక్రమాలకు మందమర్రి, సింగరేణి ప్రాంతల నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన ఆయన మనవడు వికాస్ వివాహానికి సైతం సింగరేణి ప్రాంత ప్రజలు వీరభద్రరావు పై గల అభిమానాన్ని చాటుతూ, ఆ వివాహ వేడుకలు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి, వీరభద్రరావుతో వారికున్న పరిచయాన్ని మరోమారు గుర్తుచేసుకున్నారు.

# ఢిల్లీ పేలుడుతో హైదరాబాద్‌లో హైఅలెర్ట్






**రాజేంద్రనగర్,పాతబస్తీలో విస్తృత తనిఖీలు..**
**సీపీ సజ్జనార్ కీలక ఆదేశాలు జారీ.!**

**రాజేంద్రనగర్,నవంబర్10(సూర్యరేఖ)** దేశ రాజధాని ఢిల్లీ నగరం ఒక్కసారిగా భారీ పేలుడు తో దేశమంతా ఉలిక్కిపడింది.13ఏళ్ల తర్వాత ఢిల్లీని పేలుళ్ల వణికించాయి.సోమవారం సాయంత్రం ఎర్రకోట మెట్రోస్టేషన్ సమీపంలో ఒక్కసారి గా భారీ శబ్దంతో పేలుడు సంభవించింది.పేలుడు ధాటికి ఎనిమిది మంది మృతి చెందగా.. 24 మంది గాయపడ్డారు.దేశ రాజధానిలో పేలుడుతో కేంద్ర హోంమంత్రిత్వశాఖ అప్రమత్తమైంది.పలు రాష్ట్రాలను సైతం అప్రమత్తం చేసింది.పలు రాష్ట్రాలను సైతం అప్రమత్తం చేసింది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా పలు నగరాల్లో హైఅలెర్ట్ ప్రకటించారు. ముంబయి హైదరాబాద్,యూపీ లక్నో సహా పలు నగరాల్లో హైఅలెర్ట్ ప్రకటించిన విస్తృత సోదాలు నిర్వహిస్తున్నారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందలు చర్యలు తీసుకున్నారు. ఢిల్లీ పేలుడు తర్వాత నగరం అంతటా భద్రతను పెంచారు. పెట్రోలింగ్,నాకాబందీ ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో రద్దీ ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు, నాకాబందీ చేపట్టాలని సీపీ సజ్జనార్ ఆదేశాలు జారీ చేశారు.హైదరాబాద్ నగరంతో పాటు యావత్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లకు కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో సైతం పోలీసులు అప్రమత్తమయ్యారు. పలుచోట్ల పోలీసులు తనిఖీలు చేపట్టారు. అలాగే,శివారు శివారు రాజేంద్రనగర్ సర్కిల్ డైరీ ఫార్మ్ చౌరస్తా, పాతబస్తీలో పోలీసులు విస్తృత తనిఖీలు చేస్తున్నారు.రద్దీ ప్రాంతాల్లో వాహనాల తనిఖీ,లు చేపట్టారు.అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా.. మరేవైనా వస్తువులు కనిపించినా సమాచారం ఇవ్వాలని సజ్జనార్ కోరారు.డయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైల్వేస్టేషన్లలోనూ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

**నార్మ్ లో రక్తదాన-శిబిరం..**
**నార్మ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్**
**రక్తదానం చేస్తున్న శాస్త్రవేత్తలు,విద్యార్థులు.**




**రాజేంద్రనగర్,నవంబర్10(సూర్యరేఖ)** రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని,ప్రతీ ఒక్కరు జీవితంలో ఒక్క సారైనా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని నార్మ్ డైరెక్టర్ డా.గోపాల్ లాల్ అన్నారు.నార్మ్ హెల్త్ సెంటర్ సోమవారం రక్తదాన శిబిరాన్ని నార్మ్ డైరెక్టర్ డా.గోపాల్ లాల్ ప్రారంభించారు. హైదరాబాద్‌లోని పివి నరసింహారావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ రక్త దానం చేసి ప్రాణ దాతలు కావాలని అన్నారు.రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన రక్తదాతలను ప్రశంసించారు. మొత్తం 34 మంది సభ్యులు రక్తదానం చేశారు. వీరిలో 115 ఫౌండేషన్ కోర్సు ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సర్వీస్‌కు చెందిన ఇరవై మంది ప్రొబేషనరీ శాస్త్రవేత్తలు,11మంది విద్యార్థులు,ముగ్గురు ఇతర సిబ్బంది రక్తాన్ని దానం చేశారు.నార్మ్ మెడికల్ కన్సల్టెంట్ డాక్టర్ ఎ.దేబ్‌నాథ్,115 ఫోకర్స్ కోఆర్డినేటర్లు,డాక్టర్ దామోదర్ రెడ్డి,డాక్టర్ రమేష్ నాయక్ శిబిరాన్ని పర్యవేక్షించారు.

## 100 కోట్ల భూ కబ్జాపైవేగవంతంగా విచారణ పూర్తి చేయాలి

మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత




**జగిత్యాల :** జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలో సంచలనంగా మారిన 100 కోట్ల భూకబ్జాపై వేగవంతంగా విచారణ జరపాలని జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత -సురేష్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. జగిత్యాల పట్టణంలో గత వారం, పది రోజులుగా జరుగుతున్న 100 కోట్ల భూకబ్జా అంశంపై విచారణ వేగవంతం చేస్తూ, జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో గల సర్వే నెంబర్ 138తో పాటుగా, ఆ భూమిని అనుకోని చుట్టూ ఉన్న సర్వే నెంబర్ సర్వే నెంబర్ లలో భూమి అన్యాక్రతం అయినట్లుగా ఆరోపణలు, వాటి ఆధారంగా పత్రికలు, మీడియాలో వస్తున్న వార్త కథనాల నేపథ్యంలో జిల్లా అధికారం యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ఇదే స్థలం అనుకోని అనేక వ్యాపార, వాణిజ్య స్థలాలు సైతం ఉన్నందున నిష్పక్షపాత విచారణ జరిపి, ప్రభుత్వంకు సంబంధించిన భూమి దురాక్రమణకు గురైనట్లయితే వెంటనే స్వాదీనపరిచ్చుకునేలా చర్యలు చేపట్టాలని జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత- సురేష్ భారత రాష్ట్ర సమితి పక్షాన సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ లో జరిగే ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు.100 కోట్ల పైబడిన ఆస్తి కబ్జాపై ఇటీవల మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళింది విధితమే. ఈ క్రమంలో కబ్జా అంశంపై సమగ్ర విచారణ జరిపించాలని వివిధ పార్టీల మద్దతు కూడా లభిస్తోందన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికే సైన్స్ ఫెయిర్

**పాఠశాల ప్రిన్సిపల్ చౌకి రమేష్**
**సాయి జీనియస్ హై స్కూల్ లో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం**




**కోరుట్ల :** విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి సైన్స్ ఫెయిర్ దోహదపడతాయని పలువురు వక్తలు పేర్కొన్నారు.సోమవారం కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్ హై స్కూల్ లో ఘనంగా సైన్స్ ఫెయిర్ (లెర్నర్స్ లీడ్ కాన్ఫరెన్స్ - 2025) నిర్వహించారు.ఈ సంధర్భంగావిద్యార్థులు సైన్స్, సోషల్,లాంగ్వేజ్ విభాగాల్లో సృజనాత్మక మోడళ్లను, ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రతిభ,ఆవిష్కరణా తపన, ఆలోచనా శక్తి అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ చౌకి రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్, సోషల్ పట్ల ఆసక్తి పెంపొందించేం దుకు సృజనాత్మకతను వెలికి తీయడానికి ఎంతో దోహదపడ తాయన్నారు. ఈ ఫెయిర్ ద్వారా పిల్లలు ప్రతిభను ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించే అవకాశాన్ని పొందారని చౌకి రమేష్ తెలిపారు. పిల్లలు రూపొందించిన ప్రయోగాలు సందర్శకుల ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రాజెక్టులు ప్రదర్శనల కు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## నిర్మాణాత్మక కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న వినియోగదారుల సమాఖ్య

**సీసీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి**

**హైదరాబాద్ :** వివిధ దశలలో వినియోగదారులలో చైతన్యం పెంచేందుకు భారత వినియోగదారుల సమాఖ్య (సిసిఐ) నిర్మాణాత్మక కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నదని, దీనిలో భాగంగా సిసిఐ జోనల్, జిల్లా స్థాయిల్లో విస్తరణ చేస్తున్నదని సీసీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి అన్నారు. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రెడ్ క్రాస్ భవన్ లో సీసీఐ రాష్ట్ర అధ్యక్షులు మామిడి భీమ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి చక్రపాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వినియోగదారుల పక్షాన నిలబడి వారికి అండగా రూపొందించబడిన చట్టాలు బ్యూరోక్రాట్లు, వ్యాపార ఉత్పత్తిదారుల అజమాయిషితో నీరుగారిపోతున్నాయన్నారు. జాతీయ స్థాయిలో వినియోగదారుల ఉద్యమ ప్రతినిధులకు నాయకత్వం వహిస్తున్న సిసిఐ చట్టాల రూపకల్పనలో కీలక భూమిక నిర్వహించాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. గ్రామీణ స్థాయి నుంచి రాజధాని వరకు వివిధ స్థాయిలో ఉన్న వినియోగదారుల సమస్యలను గుర్తించి వారి పక్షాన పోరాడుతున్న క్రమంలో వినియోగదారుల సమస్యల పరిష్కారానికి మరింత చేయూతనిచ్చేందుకు సీసీఐ జోనల్ ఇన్చార్జిల నియామకం చేపట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఐదు జోన్లను ఏర్పాటు చేసి సీనియర్ వినియోగదారుల ఉద్యమ ప్రతినిధులను, సీసీఐకి రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహిస్తున్న వారితో ఏర్పాటుచేసిన కమిటీలను సిసిఐ రాష్ట్ర అధ్యక్షులు మామిడి భీమిరెడ్డి ప్రకటించారు. నెలాఖరుకల్లా జిల్లా స్థాయిలో సిసిఐ ప్రతినిధుల ఎంపిక పూర్తి చేయాలని నిర్దేశించారు. ఈ సమావేశంలో సిసిసి సెక్రటరీ జనరల్ మొగిలిచర్ల సుదర్శన్, సీసీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ హరిప్రియ రెడ్డి, సీసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుప్రభ హత్వర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, రావుల రంజిత్ కుమార్, సందు ప్రవీణ్, కార్యదర్శులు శ్రీధర్ రెడ్డి , ప్రవీణ, రంగన్న, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సీసీఐ జోనల్ ఇన్చార్జులు వీరే...**

ఆదిలాబాద్ జోనల్ ఇన్చార్జిగా మాజీద్, వరంగల్ జోనల్ ఇన్చార్జిగా బి శ్రవణ్ కుమార్, నల్గొండ జోనల్ ఇన్చార్జిగా ఎం .యశ్వంత్ కుమార్, హైదరాబాద్ జోనల్ ఇంచార్జ్ గా ఏవి రావు, మహబూబ్ నగర్ జోనల్ ఇన్చార్జిగా అనుదివ్య లను నియమించారు.

## జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ దే

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్ని నాటకాలు ఆడినా జూబ్లీహిల్స్ ఓటర్లు ఎవరికి ఓటు వేయాలో ముందే నిర్ణయించుకున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్యం, డబ్బును విచ్చలవిడిగా పంపిణీ చేస్తోందని ఆయన ఆరోపించారు. లక్షకు పైగా చీరలు, మిక్సీలను ఓటర్లకు ఎరగా వేస్తోందని అన్నారు. ఈ మేరకు పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని కలిసి ఫిర్యాదు చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ, అన్ని వీడియో, ఫొటోల ఆధారాలను ఎన్నికల సంఘానికి అందజేసినట్లు తెలిపారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈసీని కోరినట్లు చెప్పారు. సీ-విజిల్ యాప్‌లోనూ ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఫిర్యాదు చేసినప్పటికీ కొందరు పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.జూబ్లీహిల్స్ ఓటర్లు అధికార పార్టీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హరీశ్ రావు అన్నారు.

# ఓటీటీలో రూ.100 కోట్ల సినిమా.. ఈ వారంలోనే డ్యూడ్ స్ట్రీమింగ్



దీపావళికి రిలీజైన అన్ని సినిమాలు ఓటీటీ డేట్ ఇచ్చేశాయి. కిరణ్ అబ్బవరం 'కె-ర్యాంప్' నవంబర్ 15న ఆహాలో రిలీజ్ అవుతున్నట్లు ప్రకటించారు. సిద్ధు జొన్నలగడ్డ 'తెలుసు కదా' మూవీ నవంబర్ 14న నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలవుతున్నట్లు అధికారికంగా వెల్లడించారు. ఇక దీపావళి రేసులో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'డ్యూడ్' సినిమా ఓటీటీ డేట్ మాత్రం అనౌన్స్ చేయకుండా అభిమానులను సస్పెన్స్‌లో ఉంచారు. ఈ వారమే ఓటీటీలో ఈ సస్పెన్స్‌కు తెర దించుతూ ఎట్టకేలకు డ్యూడ్ ఓటీటీ రిలీజ్ డేట్ ప్రకటించారు. నవంబర్ 14న నెట్‌ఫ్లిక్స్‌లో రానుందంటూ ఎక్స్ వేదికగా పోస్టర్ రిలీజ్ చేశారు. తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో డ్యూడ్ అందుబాటులోకి రానుందని వెల్లడించారు. డ్యూడ్ విషయానికి వస్తే.. ప్రదీప్ రంగనాథన్, మమితా బైజు ప్రధాన పాత్రలు పోషించారు. శరత్‌కుమార్ కీలక పాత్రలో నటించగా కీర్తి శ్వరన్ దర్శకుడిగా పరిచయమయ్యాడు. మైత్రీమూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు. ఈ సినిమా అక్టోబర్ 17న తెలుగు, తమిళ భాషల్లో విడుదల కాగా ఈజీగా రూ.100 కోట్లు రాబట్టింది. డ్యూడ్ కథేంటంటే.. గగన్ (ప్రదీప్ రంగనాథన్).. ఆముద (నేహా శెట్టి)ని ప్రేమిస్తాడు. కానీ మరొకరిని పెళ్లి చేసుకుంటుంది. గగన్‌ను అతడి మేనమామ (శరత్ కుమార్) కూతురు కుందన (మమిత బైజు) ప్రేమిస్తుంది. కానీ, ఆమె పెళ్లి ప్రపోజల్‌ను గగన్ రిజెక్ట్ చేస్తాడు. కొంతకాలానికి ఆమెనే పెళ్లాడాలనుకున్న టైమ్‌కు కుందన పార్థు (హృదయ్)తో ప్రేమలో ఉంటుంది. అయినప్పటికీ గగన్-కుందనకే పెళ్లి జరుగుతుంది. వీళ్ల పెళ్లికి కారణమేంటి? తర్వాత కలిసున్నారా? లేదా? అనేది ఓటీటీలో చూసేయండి..



# రవితేజ కొత్త మూవీ సంక్రాంతికి రిలీజ్

గత కొన్నేళ్లుగా హీరో రవితేజ సినిమాలైతే చేస్తున్నాడు గానీ హిట్ అనేది లేకుండా పోయింది. వారం పదిరోజుల క్రితం 'మాస్ జాతర' అంటూ వచ్చాడు. యధావిధిగా ఇది కూడా ఫ్లాప్ అయింది. ఇప్పుడు మరో కొత్త మూవీని సిద్ధం చేశాడు. దీనికి 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అనే టైటిల్ ఫిక్స్ చేయడంతో పాటు గ్లింప్స్ కూడా రిలీజ్ చేశారు. నేను శైలజ, ఉన్నది ఒకటే జిందగీ లాంటి సినిమాలతో ఆకట్టుకున్న కిశోర్ తిరుమల.. రవితేజ కొత్త చిత్రానికి దర్శకుడు. గ్లింప్స్ చూస్తుంటే కామెడీగా బాగానే ఉంది. రామసత్యనారాయణ (రవితేజ)ని అతడి జీవితంలోని ఇద్దరు ఆడోళ్లు రెండు ప్రశ్నలు అడుగుతారు. ఇంతకీ ఆ ప్రశ్నలేంటి? వాటికి ఎవరూ ఎందుకు సమాధానం చెప్పలేకపోయారనేదే స్టోరీలా అనిపిస్తుంది. 'నా జీవితంలోని ఇద్దరు ఆడవాళ్లు రెండు ప్రశ్నలు అడిగారు.. సమాధానం కోసం చాలా ప్రయత్నించారు. గూగుల్, చాట్ జీపీటీ, జెమినీ, ఏఐ.. ఇలా అన్నింటినీ అడిగారు. బహుశా వాటికి పెళ్లి కాకపోవడం వల్ల ఆన్సర్ చెప్పలేకపోయాయేమో' అని రవితేజ చెప్పిన డైలాగ్స్ ఫన్నీగా ఉన్నాయి. ఇందులో ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి హీరోయిన్లు. భీమ్స్ సంగీతమందించాడు. వచ్చే సంక్రాంతికి మూవీని థియేటర్లలో రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. గ్లింప్స్ చూస్తుంటే ఈసారి రవితేజ హిట్ కొడతాడేమో అనిపిస్తుంది.

# క్రిస్మస్‌కి థియేటర్లలోకి 'దండోరా'


కలర్ ఫోటో, బెదురులంక 2012 సినిమాలని నిర్మించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి వస్తున్న లేటెస్ట్ సినిమా 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం షూటింగ్ జరుగుతోంది. ఈ క్రమంలోనే విడుదల తేదీని ప్రకటించారు. క్రిస్మస్ సందర్భంగా డిసెంబరు 25న మూవీ థియేటర్లలోకి వస్తుందని నిర్మాతలు ప్రకటించారు. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిలు ప్రేమించి పెళ్లి చేసుకున్నా, అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతున్నాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని 'దండోరా' సినిమా తీశారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూ దీన్ని తెరకెక్కించారు. శివాజీతో పాటు నవదీప్, బిందు మాధవి తదితరులు నటించారు. బిందుమాధవి ఇందులో వేశ్య పాత్రలో కనిపించనుంది.





# నవంబర్ మూడో వారం "ది రాజా సాబ్" రిలీజ్!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న హారర్-కామెడీ "ది రాజా సాబ్" చిత్రం పై అంచనాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఈ సినిమా నుండి ఫస్ట్ సింగిల్ ఎప్పుడు వస్తుందన్న దానిపై అభిమానుల మధ్య పెద్ద చర్చ జరుగుతోంది. దీనిపై చివరికి నిర్మాత ఎస్‌కేఎన్ స్పందించి క్లారిటీ ఇచ్చారు. ఎస్‌కేఎన్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఫస్ట్ సింగిల్ విడుదలలో ఆలస్యం రావడానికి కారణం ఉత్తర భారత, తెలుగు మార్కెటింగ్ టీమ్‌ల మధ్య చర్చలు అని చెప్పారు. మొదటగా 'రెబెల్ సాబ్' అనే ఎనర్జిటిక్ సాంగ్‌ను ముందుగా విడుదల చేయాలని అనుకున్నా, ఉత్తర భారత పంపిణీదారులు మాత్రం ముందుగా మెలోడి సాంగ్ రిలీజ్ చేయాలని సూచించారని తెలిపారు. ఈ భిన్నాభిప్రాయాల వల్లే చిన్న ఆలస్యం జరిగిందని అన్నారు. దక్షిణ భారత మార్కెట్లో సాధారణంగా లిరికల్ వీడియోలు మాత్రమే రిలీజ్ చేసి, పూర్తి సాంగ్ వీడియోలను థియేటర్స్‌లో చూపిస్తారని, కానీ ఉత్తర భారత మార్కెట్లో మాత్రం పూర్తి వీడియో సాంగ్స్ ముందుగానే విడుదల చేస్తారని ఎస్‌కేఎన్ వివరించారు. ఇందుకే ఆలస్యం జరిగుతుందని తెలియజేశారు. "ది రాజా సాబ్"లో ఐటెమ్ సాంగ్ ఉండదని, అయితే ఒక పాపులర్ హిందీ సాంగ్‌ను రీమిక్స్ వెర్షన్‌గా తీస్తున్నామని నిర్మాత తెలిపారు. ప్రతి సాంగ్ రిలీజ్ మధ్య 10%-%14 రోజుల గ్యాప్ ఇస్తారని, ఇలా చేయడం వల్ల ప్రేక్షకులు ప్రతి సాంగ్‌ను మంచి మ్యూజిక్ అనుభవంతో ఆస్వాదించగలరని చెప్పారు. ఎస్‌కేఎన్ ప్రకారం, ఫస్ట్ సింగిల్ నవంబర్ మూడో లేదా నాలుగో వారంలో విడుదల కానుంది. ఆ తర్వాత సినిమా ప్రమోషన్లు డిసెంబర్ చివరి వరకు కొనసాగుతాయి. ఈ క్రమంలో "ది రాజా సాబ్" ను 2026 జనవరి 9న, సంక్రాంతి సీజన్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి టీమ్ సన్నాహాలు చేస్తోంది. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. మొత్తానికి, "ది రాజా సాబ్" ఫస్ట్ సింగిల్‌పై ఉన్న ఆసక్తి మరింత పెరిగింది. నిర్మాత ఎస్‌కేఎన్ ఇచ్చిన తాజా అప్‌డేట్‌తో అభిమానులు ఊరట చెందారు. మెలోడి సాంగ్ రూపంలో రాబోయే ఈ ఫస్ట్ సింగిల్, ప్రభాస్ మ్యూజిక్ జర్నీకి కొత్త ఛాప్టర్‌గా నిలిచే అవకాశముంది.



# రొమాంటిక్‌గా శర్వానంద్ బైకర్ లుక్.. లాంచ్ టైం ఫిక్స్

అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ నటిస్తున్న చిత్రం బైకర్ శర్వా36 ప్రాజెక్టుగా వహిస్తున్న ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మీరు బైకర్ స్పీడ్ ఎలా ఉందో చూశారు. ఇక ఇప్పుడు ప్రెప్పీ మెలోడీ టైం వచ్చేసిందంటూ.. ఫస్ట్ సింగిల్ ప్రోమో అప్‌డేట్ లుక్ విడుదల చేశారు. హెల్మెట్ పెట్టుకున్న హీరోయిన్‌తో రొమాంటిక్ మూడ్‌లో ఉన్న శర్వానంద్ స్టిల్ సాంగ్‌పై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ పాట ప్రోమోను నవంబర్ 11న లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. గిబ్రాన్ మ్యాజికల్ ఆల్బమ్‌ను రెడీ చేస్తున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్.. ఇక్కడ ప్రతీ బైకర్‌కు ఓ కథ ఉంటుంది. సమయంతో పోరాడే కథ.. చావుకు ఎదురెళ్లే కథ.. అంటూ సాగే వాయిస్‌తో ఓవర్‌తో మొదలైన గ్లింప్స్ బైక్ రేసుతో సాగుతుంది. ఏం జరిగినా పట్టువదలని మొండోళ్ల కథ అంటూ బైక్ రేసింగ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్ధంగా ఉండండి.. అంటూ శర్వానంద్ టీం ఇప్పటికే బైకర్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేస్తుంది. ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ కృష్ణారెడ్డి, ఉప్పలపాటి ప్రమోద్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. బైకర్‌లో డాక్టర్ రాజశేఖర్ శర్వానంద్ తండ్రి పాత్రలో కనిపించనుండగా బ్రహ్మాజి, అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తున్నాడు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,